జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 1 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాజధాని నిర్మాణ పనులు
# చకచకా జరగాలి

- నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి కావాలి
- రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు
- సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి**

రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది - మిగతా 3లో


## నష్టపోయిన ప్రతి ఒక్కరికీ
# న్యాయం చేయాలి



- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలి
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించడంతో పాటు పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలి
- ఏలేరు కాలువ గట్టు పటిష్ఠతకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

**అమరావతి**

మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. తీర - మిగతా 3లో



## ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

- ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్.. 75 శాతం కుటుంబాల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు
- సర్వేలో సంచలన విషయాలు
- వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి
- ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతం

# చర్యలు తప్పవు..




- పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదు..
- సీఎం చంద్రబాబు వార్నింగ్
- టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాలపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం
- పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు.

**అమరావతి**

టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు. టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు. ఇవాళ(శుక్రవారం) టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన - మిగతా 3లో

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది



- 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుంది
- మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది'
- దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉంది

## తుఫాన్ అనంతరం పంట నష్టంపై
# జాగ్రత్తగా అంచనాలు వెయ్యాలి



- పంట రక్షణకు రైతులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదేశించిన మంత్రి
- పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించిన మంత్రి
- వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని - మిగతా 3లో



## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..

- ఆ బిడ్డ గురించే మా బాధ అంతా
- రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన
- "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు.

# తుఫాన్ అనంతరం పంట నష్టంపై జాగ్రత్తగా అంచనాలు వెయ్యాలి

-మొదటిపేజీ తరువాయి

విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలి అని పేర్కొన్నారు. గురువారం క్రిష్ణా జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతులు తమ పంట నష్టం క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోడానికి అవ్వదు అని రైతులు నాతో చెప్పుకున్నారని, వ్యవసాయశాఖ మరియు సివిల్ సప్లయి డిపార్ట్మెంట్ వాళ్లతో మాట్లాడటం జరిగింది. వారకి పూర్తి సూచనలు (ఇన్ స్ట్రక్షన్స్) ఇవ్వడం జరిగింది. గతంలో %ాణ=ీ% రిలీఫ్ కింద పరిహారం తీసుకున్న వారు



అందరికీ ఈ ఇబ్బంది వచ్చింది. కావున ఈ సారి ఆ ఇబ్బంది రాకుండా ఇరు శాఖలకు సూచనలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు.


**వరి పంటకు నష్టాన్ని తగ్గించుకోవడానికి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి**

మొంథా తుఫాను కారణంగా కృష్ణ, గోదావరి, డెల్టా జిల్లాల్లో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశల్లో ఉండగా భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో అనేక వరి చేలు పడిపోయి నీట మునిగిన నేపథ్యంలో, నష్టం తీవ్రత తగ్గించేందుకు రైతులు అత్యవసరంగా కొన్ని కీలక చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు సూచించారు. పూత దశ నుంచి పాలు పోసుకునే దశ వరకు పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే అంతర్గత కాలువల ద్వారా తొలగించడం అత్యంత ముఖ్యం. నీరు తగ్గిన వెంటనే ఎకరాకు 400 మి.లీ హెక్సాకోనాజోల్ లేదా 200 మి.లీ ప్రోపికోనాజోల్ పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుందని సూచించారు. పరిస్థితులు అనుకూలిస్తే పడిపోయిన చేలను పైకి లేపి కట్టుకోవాలి. అలాగే నిలబడి ఉన్నా, పడిపోయినా గింజలు రంగు మారకుండా, మాగుడు మరియు మానిపండు తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ఎకరాకు 200 మి.లీ ప్రోపికోనాజోల్ తప్పనిసరిగా పిచికారీ చేయాలి. పాలు పోసుకునే దశలో ఉన్న పంటలకు కూడా ఇదే విధంగా నీటిని కాలువల ద్వారా తొలగించి చేలను పైకి లేపడం కీలకం. గింజ గట్టిపడే దశ మరియు కోత దశలో చేలు నీట మునిగితే వెంటనే నీటిని బయటకు పంపాలి. కోత దశలో కంకిలో మొలకలు కనిపిస్తే, నీరు బయటకు తీసిన తర్వాత 5% ఉప్పు ద్రావణం (లీటరు నీటికి 50 గ్రా ఉప్పు) పిచికారీ చేయడం ద్వారా మొలక పడటం, రంగు మారడాన్ని తగ్గించవచ్చు. గింజ గట్టిపడే దశలో కూడా చేలను పైకిలేపి కట్టుకోవడం, నీటిని వేగంగా తొలగించడం తప్పనిసరి. ఇప్పటికే కోసి కుప్పలుగా ఉన్న ధాన్యాన్ని వర్షం నుండి రక్షించేందుకు బరకాలు కప్పాలి. రెండు మూడు రోజులు ఎండబెట్టే అవకాశం లేకపోతే, కుప్పల్లో మొలక రాకుండా, రంగు మారకుండా ప్రతి క్వింటాకు 1 కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలపడం ద్వారా రక్షణ పొందవచ్చని మంత్రి అచ్చెన్నాయుడ సూచించారు.

# సత్యసాయి శత జయంతి వేడుకలు..

## ప్రభుత్వం నిర్వహిస్తే తప్పేంటి.. హైకోర్టు వార్నింగ్

**అనంతపురం :** పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. లౌకిక దేశంలో మతపరమైన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై పటిషనర్ అభ్యంతరం తెలిపారు. అయితే సత్యసాయి ట్రస్ట్ చేసిన ప్రజా సేవలను పరిగణనలోకి తీసుకుని గౌరవించడంలో తప్పేముందని సూటిగా ప్రశ్నించింది. పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఖర్చులు విధిస్తూ.. వ్యాజ్యాన్ని కొట్టివేస్తామని వార్నింగ్ ఇచ్చింది పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. నవంబరు 23న జరిగే ఈ వేడుకలకు హాజరు కావాలని.. ఇప్పటికే ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, మంత్రులకు.. శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆహ్వానాలు అందజేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ కూడా హాజరు కానున్నారు. అయితే ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో అభ్యంతరం తెలిపారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పటిషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది.సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం అధికారిక వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని భారత హేతువాద సంఘాన్ని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగునీరు అందించారని.. ఈ విషయం రాష్ట్రానికి వచ్చిన కొత్తలో తన సహచరుల ద్వారా తనకు తెలిసిందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అంతే కాకుండా ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని



పిటిషనర్‌కు ఈ సందర్భంగా హైకోర్టు గుర్తుచేసింది. ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పేముందంటూ వెంకట సుబ్బయ్యను సూటిగా ప్రశ్నించింది. తాను దాఖలు చేసిన పిల్‌ను వెంకట సుబ్బయ్య వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధించి పిల్ కొట్టేస్తామని వార్నింగ్ ఇచ్చింది. నిజంగా ప్రజా ప్రయోజనం ఉన్న వ్యాజ్యాలపై దృష్టి సారించాలని హితవు పలికింది.విచారణ సందర్భంగా భారత హేతువాద సంఘం తరఫున వాదించిన న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్.. లౌకిక రాజ్యంలో మతపరమైన కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడానికి వీలు లేదన్నారు. దీనికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి కౌంటర్ వాదనలు వినిపించారు. వివిధరకాలుగా ప్రజా సేవ చేసిన 22 మంది వ్యక్తుల జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు నివేదించారు. సత్యసాయి నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో పలు సామాజిక సేవలు అందుతున్నాయని వెల్లడించారు. శ్రీసత్యసాయి సేవలను పరిగణనలోకి తీసుకొని జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. సరైన అధ్యయనం చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఎలా జారీ చేస్తుందని పిటిషనర్‌ను ప్రశ్నించారు.

# అన్న బాటలోనే షర్మిల

**విజయవాడ :** ఏపీలో రాజకీయాలు చాలా విచిత్రంగా నడుస్తున్నాయి. ఒకవైపు అధికారంలో ఉన్న కూటమి ప్రతిదాన్నీ వీలైనంత ఎక్కువ ప్రచారం చేస్తూ అనుక్షణం ప్రజల నాలుకలపై ఉండడానికి ప్రయత్నిస్తుంటే మరువైపు ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఎక్కడో వెనకడుగు వేస్తున్నారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి తగ్గట్టే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక సమయాల్లో ఏపీలో ఉండటం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంటే ఇప్పుడాయన చెల్లెలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా అదే బాటలో ఉంటున్నారు. రాజకీయాల్లో ఇది సరైన స్ట్రాటజీ కాదని నిపుణులు అంటున్నారు.2019 ఎన్నికలకు ముందు తాను “అమరావతిలోనే సొంత ఇల్లు కట్టుకున్నానని చంద్రబాబు ఆ సాహసం చేయడం లేదని” పదేపదే చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 2024లో పార్టీ ఓడిపోయాక వీలైనంత ఎక్కువ సమయం బెంగుళూరులోనే ఉంటున్నారనే అభిప్రాయం సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. నేతలు ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించాల్సిన అవసరం వచ్చినా లేక రాష్ట్రంలో ఏదైనా అవాంతరం వచ్చినా వెంటనే రియాక్ట్ అవ్వాల్సిన సమయాల్లో బెంగళూరులో ఉన్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లికి వచ్చే వరకు వాళ్లు వెయిట్ చేయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి తుపాన్ సమయంలో కూడా అయన బెంగళూరులోనే ఉన్నారు. విజయవాడకు రావాల్సి ఉన్నా విమానాలు క్యాన్సిల్ కావడంతో ఆయన రాలేకపోయారు. దీన్ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. దీనివల్ల జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం లేదని అభిప్రాయం ఎక్కువగా ప్రచారం అవుతోంది.

రాజకీయంగా అన్నతో విభేధించి సొంత దారిలో వెళుతున్న షర్మిల నివాసం విషయంలో మాత్రం అన్న బాటలోనే వెళు



తోందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. నిజానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న ఆమెకు సొంత పార్టీ నుంచే చాలా విమర్శలు వస్తున్నాయి. పార్టీలో అసమ్మతిని సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఆమెకు ఉంది. తుపాను లాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారంలో ఉన్నా లేకపోయినా రాజకీయ పార్టీల అధినేతలు ప్రజలకు నేతలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు ఒక భరోసా ఉండడంతోపాటు సమన్వయంతో పని చేసే అవకాశం ఉంటుంది. కానీ షర్మిల వీలైనంత ఎక్కువగా హైదరాబాదులో ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో ఇల్లు కొన్నారన్న ప్రచారం జరిగినా ఆమె ఇంతవరకు అక్కడకు వెళ్ళింది లేదు. ఆమె కుటుంబ వ్యవహారాల రీత్యా ఎక్కువగా విదేశాల్లో ఉన్న పిల్లల దగ్గరకు వెళుతున్నారు. మరోవైపు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా తన కుమారుడిని ప్రాజెక్ట్ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు ఎత్తుకున్న షర్మిల తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. కానీ ఎందుకో మరి ఆమె ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇది రాజకీయంగా చాలా రాంగ్ స్ట్రేటజీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇలాంటి విషయాల్లో కూటమి చాలా వేగంగా దూసుకుపోతోంది. అది తుపాను అయినా వరదైనా ప్రచారంలో మాత్రం ఏ లోటూ రానీయదు. కొన్నిసార్లు ఈ ప్రచారం ఒక హద్దు దాటిందని, అతివృష్టి చేస్తున్నారని ట్రోల్స్ వస్తున్నా అనుక్షణం ప్రజల దృష్టిలో ఉండడానికి కూటమి ప్రయత్నిస్తోంది. ఈ ప్రచారంతో పోటీ పడడం మాట ఎలా ఉన్నా ముందు సొంత పార్టీ నేతలకు అందుబాటులో ఉండడానికి జూ జగన్, షర్మిల లాంటి నేతలు స్థానికంగా ఎక్కువగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని అనువజ్ఞులు చెబుతున్నారు. కమ్యూనిస్టు నేతలు కూడా ఇప్పటికే వరద ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి పిల్లలు, రెండు వేరు వేరు పార్టీలకు అధినేతలు ఇలాంటి విషయాల్లో వెనుక పడడం రాంగ్ స్ట్రాటజీ అనే అభిప్రాయం చాలా మందిలో ఉన్న మాట వాస్తవం. మరి ఇప్పటికైనా జగన్, షర్మిల ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

## నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించడంతో పాటు పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలన్నారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపైనా ఆరా తీశారు. ఏలేరు కాలువ గట్టు పటిష్ఠతకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలన్న పవన్.. తుపాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్వో, ఆర్డీవోలు, పడా ప్రాజెక్టు డైరెక్టర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణ పనులు చకచకా జరగాలి

-మొదటిపేజీ తరువాయి

రైతులకు రిటర్నుబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చర్యలు తప్పవు..

-మొదటిపేజీ తరువాయి

పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు. ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు సీఎం చంద్రబాబు.

**వైసీపీ ఫేక్ ప్రచారంపై...**

ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు.

**అప్పుడే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీల నియామకం..**

కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికాన్ఫరెన్స్‌లో అందరిని కలపాలని ఆజ్ఞాపించారు. తన లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పుకొచ్చారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై తాను ఒక గంట సమయం కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా..? ..లేదా..? అనే అంశంపై టీడీపీ నేతలు అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**యూకేకు సీఎం చంద్రబాబు దంపతులు...**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు వారి వ్యక్తిగత పర్యటనలో భాగంగా యూకేకు వెళ్లనున్నారు. రేపు(శనివారం) రాత్రి తన సతీమణి భువనేశ్వరితో కలిసి లండన్ వెళ్లనున్నారు సీఎం. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్ -2025కు ఎంపికయ్యారు భువనేశ్వరి. ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ గోల్డెన్ పీకాక్ అవార్డుని ఆమె అందుకోనున్నారు. లండన్‌లో 4 తేదీన జరిగే రెండు అవార్డుల కార్యక్రమంలో చంద్రబాబు దంపతులు పాల్గొననున్నారు.

# లోకేష్ పేరును వదలని సైబర్ చీటర్స్

**విజయవాడ :** సైబర్ నేరాల తీరు మారుతోంది. ఇప్పటివరకు సామాన్యులే టార్గెట్ అయ్యేవారు. ఇప్పుడు సెలబ్రిటీలను సైతం వదలడం లేదు. వీఐపీల పేర్లు, ఫోటోలు వాడుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మొన్న మధ్యన రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరిని టార్గెట్ చేసి కోటి రూపాయలకు పైగా వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్ పేరుతో 57 లక్షల రూపాయలు కొల్లగొట్టేశారు. దీంతో రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇది సంచలన అంశంగా మారింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీకి చెందిన ఓ వ్యాపారికి.. మంత్రి నారా లోకేష్ ప్రొఫైల్ పిక్చర్ గా ఉన్న ఓ వాట్సప్ నుంచి సమాచారం వచ్చింది. కీలకమైన ప్రాజెక్టులకు డబ్బు అవసరం ఉందని చెప్పి.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఫోన్ కాల్ చేసి అచ్చంగా మంత్రిగా మాట్లాడారు. అయితే అది నిజమేనని భావించిన సదరు వ్యాపారి పలు విడతల్లో 57 లక్షల రూపాయల వరకు అలా బెదిరించిన వ్యక్తులకు పంపించాడు. చివరకు ఇది మోసంగా భావించి ఏపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి ప్రధాన నిందితుడు రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో హైదరాబాదులో సాయి శ్రీనాథ్, సుమంత్ అనే ఇద్దరు వ్యక్తులను హైదరాబాదులో అరెస్టు చేశారు. ఈ ఘటన వెనుక పెద్ద ముఠా హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.కొద్ది రోజుల కిందట ఖమ్మం జిల్లా టిడిపి నేతలను ఇలానే సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేరుతో వాట్సాప్ కాల్ చేశారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధికి నిధులు కావాలని.. అందుకు విరాళాలు అందించాలని కోరడంతో కొందరు నేతలు నగదు పంపించారు. అదే సమయంలో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఫారాలు కావాలంటే కొంత మొత్తం చెల్లించాలని కోరడంతో.. రెండోసారి కూడా సదరు నేతలు నగదు జమ చేశారు. అమరావతి వస్తే పార్టీ అధినేత చంద్రబాబుతో బీఫారాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. విజయవాడలో వారి పేరుతో హోటళ్లు కూడా బుక్ చేశారు. దీంతో ఇది నిజమని నమ్మిన నేతలు విజయవాడ వెళ్లి హోటల్లో దిగారు. అయితే అక్కడ బిల్లు చెల్లించే క్రమంలో వివాదం జరిగింది. తాము సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డామని గుర్తించిన సదరు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేశారు. బయటకు చెబితే పరువు పోతుందని భావించారు. ఇంకోవైపు రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరు హైదరాబాదులో ఇలానే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డారు. అయితే ఇప్పుడు మంత్రి నారా లోకేష్ పేరు చెప్పి సైబర్ నేరానికి పాల్పడడంతో పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందుకే కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# వెల్దుర్తి ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఏఐటీయూసీ105 వ ఆవిర్భావ దినోత్సవం




**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 31 వెల్దుర్తిమండలంలో** ఈ రోజుఏఐటీయూసీ కార్యాలయం దగ్గర ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి మాధవస్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ గిరి సమయుక్తంగా జండా ఆవిష్కరణ చేసినారు పాత బస్టాండ్ సర్కిల్ ఆటో వర్కర్స్ యూనియన్ స్తూపం దగ్గర ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు యేసయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య సమయుక్తంగా జండా ఆవిష్కరణ చేసినారు ఈరోజు ఏఐటీయూసీ ఇంత ఘనంగా జరుపుకుంటున్నమంటే ఎంతమంది కార్మిక కర్షకులు ప్రాణ త్యాగానికైనా వెనుకాడకుండగా కార్మికుల కోసం ముందుండి పోరాడే ఏకైక ఘనత ఒక ఏఐటీయూసీ కార్మిక సంఘానికి మాత్రమే ఉంది 1920లో ఏర్పడి పోరాటాలకు ఉద్యమాలకు చరిత్రలో ప్రాముఖ్యత ఉంది కాబట్టి ఈరోజు మనము ఏఐటీయూసీ కార్మిక కర్షకల పండగల జరుపుకుంటున్నాం మునుముందు ఎన్నో ఉద్యమాలు చేసి పోరాడాలి సాధించుకోగలిగినవి ఉన్నాయి నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి 44 కార్మిక చట్టాలను తిరిగి పునరుద్ధించాలి ప్రతి ఉద్యోగికి కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలి స్కిమ్ వర్కరలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతు ప్రజల వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం.మొదలగు సాధించుకోవాల్సిన డిమాండ్లు ఉన్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటీయూసీ నాయకులు యేసయ్య జి నాగమద్దయ్య ఎన్ గిరి కే అనిల్ కృష్ణ మబ్బుల్ సుంకన్న నారాయణ పామయ్య చిరంజీవి భాస్కర్ కర్నూల్ స్టాండ్ రత్న పల్లె పుల్లగుమ్మి బోయన పల్లె మినీ ఆటో క్రిష్ణగిరి చెరుకులపాడు లద్దగిరి అల్లుగుండు బొమ్మిరెడ్డి పల్లె మల్లెపల్లె ఎరుకల చెరువు మొదలగు ఆటో స్టాండ్ కార్మికులు పాల్గొని జండా ఆవిష్కరణ చేసినారు

# అర్హులైన పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

**కొండల్లో గుట్టల్లో కాకుండా మంచి ప్రదేశాలలో ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి**



**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 31 వెల్దుర్తి** రాజకీయ జోక్యం లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి ప్రభుత్వ స్థలాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను అరికట్టాలి అప్లై చేసిన ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి గ్రామాలలో మూడు సెంట్లు స్థలం పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి అర్హులైన ప్రతి పేద వాళ్లకు గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ స్థానిక వెల్దుర్తి పట్టణంలోని అర్హులైన లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టీ కృష్ణ.చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్లై చేసిన ప్రతి పేద వాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం పట్టణంలో రెండు సెంట్లు స్థలం సెంట్లుఇవ్వాలని వారన్నారు గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ కాకుండా కొండల్లో గుట్టల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా గా కూటమి ప్రభుత్వమైన ప్రజలకు అనువైన ప్రదేశాలలో కాకుండా అప్లై చేసిన ప్రతి పేద వాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్లు సెంట్లుస్థలం పట్టణంలో రెండు చెట్ల స్థలం ఇవ్వాలని వారన్నారు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా గ్రామాలలో పట్టణాలలో అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి అలాగే గృహ నిర్మాణానికి ఐదు లక్ష రూపాయలు కూటమి ప్రభుత్వం తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు చిన్న వ్యాపారస్తుల సంఘం రామాంజనేయులు అనీలు సిపిఐ మండల నాయకులు శివ. అర్హులైన ప్రజలు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగిందితదితరులు పాల్గొనడం జరిగింది

# పల్లెల్ని అందమైన సుందరమైన పల్లెలుగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**– ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్**

**సరుబుజ్జిలి , ప్రజా జ్యోతి న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్ని అందమైన సుందరమైన పల్లెలుగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలంలోని మతలబుపేట గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేస్తూ, కోటి 30 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. మతలబుపేట గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పూర్తవడంతో గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ సులభమైన రవాణా సౌకర్యం, శుభ్రమైన వాతావరణం కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా అధికారులు, సూచించారు. గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ గ్రామ అభివృద్ధికి తీసుకున్న ఈ చర్యలపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మన్ శివాల సూర్యం ,నియోజకవర్గ జనసేన ఇంచార్జి పేడాడ రామ్మోహన్ , మండల అధ్యక్షులు అంబాల రాంబాబు , మండల కూటమి ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు ,మండల అధికారులు , సర్పంచ్ ,ఎంపీటీసీ లు ,గ్రామ పెద్దలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## బద్వేల్ పోలీసుల ఆధ్వర్యంలో 3కె రన్ కార్యక్రమం




**బద్వేల్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక వీరారెడ్డి కాలేజీ సముదాయముల నుంచి బైపాస్ వరకు 3కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప రూరల్ సీఐ కిష్టయ్య ఆధ్వర్యంలో అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ జయరామ్ రెడ్డి రూరల్ ఎస్సై శ్రీకాంత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ లింగప్ప మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా అదే విధంగా అమరవీరుల వారోత్సవాల భాగంగా త్రీ కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దుర్గ మిలిటరీ అకాడమీకి చెందిన విద్యార్థులు అదేవిధంగా వీరారెడ్డి విద్యాసంస్థలు ,రాచపూడి నాగభూషణం విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని మైదుకూరు రోడ్డు లోని వీరారెడ్డి కాలేజీ నుంచి నెల్లూరు రోడ్డులోని మడకలవారిపల్లె బైపాస్ వరకు త్రీకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ కార్యక్రమాల్లో మొదట వచ్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసామన్నారు. త్రీ కె రన్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చిన వెంటనే పలు విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తక్షణమే పాల్గొనడం చాలా సంతోషదాయకమన్నారు. రన్నింగ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయముగా పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ స్టేషన్ల ఎస్ఐలు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**రామాపురం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** ప్రజా చైతన్య సేవా సంఘం అన్నమయ్య రాయచోటి వారి ఆధ్వర్యంలో నీలకంఠ రావు పేట ఉన్నత పాఠశాల తెలుగు నందు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది బి విజయలక్ష్మి ఓ ఆర్ డబ్ల్యు మరియు సుహాసిని పాల్గొని హెచ్ఐవి నివారణ చర్యలు గురించి చర్చించడం జరిగినది ఇందులో ఎయిడ్స్ చర్చిద్దాం.ఎయిడ్స్ ని నివారిద్దాం నీ నాదంతో విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు ఇందులో టీవీ వ్యాధి గురించి లక్షణాలు మరియు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధిరాలు వనజా రెడ్డి గారు మరియు పిఈటి తెలుగు పండిట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి బాపట్లలో క్యాండిల్ ర్యాలీ



**బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ నేతృత్వంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా బాపట్ల పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ గడియార స్తంభం వరకు కొనసాగింది. ప్రజలు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది అమరవీరులకు జోహార్లు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి, వారి కుటుంబాలకు అండగా ఉండటం పోలీస్ శాఖ కర్తవ్యమని అన్నారు. వారోత్సవాల్లో వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు, మారథాన్, డిబేట్ పోటీలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ర్యాలీలో డిఎస్పీ రామాంజనేయులు, సీఐలు రాంబాబు, హరికృష్ణ, శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పశు వైద్య సిబ్బంది.......

**చాగలమర్రి , అక్టోబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి పట్టణంలోని శెట్టివీడు రస్తాలోని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు ఇంటి సమీపంలో దేవునికి వదిలిన ఒక ఆవు ప్రసవ వేదనతో శుక్రవారం నరక యాతన పడుతోంది. ఇది గమనించిన వైయస్సార్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ రామిశెట్టి శ్రీనివాసులు విషయాన్ని స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు వరప్రసాద్ కు సమాచారం అందించాడు. తక్షణమే తమ సిబ్బందిని అక్కడకి పంపించారు. సుమారు గంట పాటు శ్రమించి పశువైద్య సిబ్బంది గర్భంలో అడ్డంగా తిరిగిన దూడను బయటకు తీసి సురక్షితంగా ప్రసవం చేసి ఉమ్మి నీరు అధికంగా తాగిన దూడకు చికిత్సలు చేసి ప్రాణం పోసి మానవత్వం చాటుకున్నారు. దీంతో ఏడీ వరప్రసాద్, పశువైద్య సిబ్బంది షజిలీ,మహబూబ్‌భాష,నవీన్,ట్రైనీ ప్రభును ప్రజలు అభినందించారు.

## కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులకు పోరాటాలతో బుద్ధి చెపుతాం**

**నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, పనిగంటలు పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** దేశంలో, రాష్ట్రంలో కార్మిక, శ్రమజీవుల ఓట్లతో గద్దె నెక్కిన బీజేపీ, కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్పొరేట్ల సేవలో ఉన్నాయని, కార్మిక పోరాటాల ద్వారా పాలకులకు తగిన బుద్ధి చెబుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు తెలిపారు ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని ప్రధమ అధ్యక్షులుగా స్వతంత్ర సమర యోధులు లాలాలజపతిరాయ్ ని, ప్రధాన కార్యదర్శి గా వి.యం. పవార్ ని మహాసభ ఎన్నుకున్నారని తెలిపారు .భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని అందరికన్నా ముందే నినదించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ.అన్నారు ఒకవైపు బ్రిటిష్ ప్రభుత్వం కార్మికవర్గం పై దాడులు, అర్ధాకలి, అణిచివేత నుండి కార్మిక వర్గాన్ని విముక్తి చేస్తూ మరోవైపు వారిని సంఘటితం చేస్తూ దేశ స్వతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందన్నారు.1923 కార్మిక నష్టపరిహార చట్టం. 1926 ఇండియన్ ట్రేడ్ యూనియన్ చట్టం. 1936 వేతనాల చెల్లింపు చట్టం. 1947 పారిశ్రామిక వివాదాల చట్టం. 1948 పారిశ్రామిక ఉద్యోగ స్థాయి నియామక చట్టం. ?1966 షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం. 1920 లో పురుడోసుకున్న నాటి నుంచి భారత కార్మిక వర్గానికి ఒకే ఒక్క కేంద్ర కార్మిక సంఘంగా భాసిల్లి దాదాపు 44 రకాల చట్టాలకు రూపశిల్పిగా నిలిచిన చరిత్ర ఏఐటియుసి ఉందన్నారు.నేడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రములో కూటమి ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులుచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పు పైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీకరించింది. వర్కర్స్ నియామకం తొలగింపుల్లో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు దారాదత్తం చేసే నిర్ణయాలు చేసే కుట్రలో ఉందన్నారు. భారతదేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసి సాధించినటువంటి కార్మిక చట్టాలను రూపుమాపి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కార్మికులని కట్టుబానిసలుగా మార్చే దుర్మార్గాలకి పాల్పడుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం అవుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల వెంకటరమణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవరావు, శేషాద్రి బాబు, హరిప్రసాద్, సౌజన్య, సుమతి,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరమ్మ

మాజీ ఎమ్మెల్సీ యం సుధాకర్ బాబు




**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 31 కర్నూలు** శ్రీమతి ఇందిరా గాంధీ గారు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని భారత తొలి మహిళా ప్రధాన మంత్రి, ప్రపంచ ఉక్కుమహిళగా పేరుగాంచిన భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో ప్రతి ఇల్లూ ఆనందంగా ఉండేదని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిందని మాజీ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు గారు ఆమె సేవలను కొనియాడారు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన శ్రీమతి ఇందిరా గాంధీ గారి 41 వ వర్ధంతి మరియు భారత తొలి ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటములకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ గారి పాలనలో దేశంలో ప్రజలు ఎంతో సుఖ సంతోషాలతో జీవించారని ఆమె గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ ,రాజ భరణాల రద్దు,అంటరానితన నిర్మూలన మొదలగు ఎన్నో సాహసోపేత చట్టాలను అమలు పరిచి దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని ఎన్నో జాతీయ సంస్థలు స్థాపించిందని, నేడు మోడీ ప్రభుత్వంలో దేశంలో హత్యలు, అత్యాచారాల నియంత్రణలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాడు శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధానిగా ఉన్నప్పుడు ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించిందని,నేడు ప్రధాని మోదీగారు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపుతున్నాడని విమర్శించారు.అలాగే భారత మొదటి ఉపప్రధాని,మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధుడుగా,1931 సంవత్సరంలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహా సభకు అధ్యక్షత వహించారని, సాహసోపేత నిర్ణయాలతో ఐదువందలకు పైగా స్వదేశీ సంస్థానాలను విలీనం చేసి స్వతంత్ర భారతావనిని ఏకం చేసిన ధీశాలి సర్దార్ వల్లభాయి పటేల్ గారని ఆయన పుట్టిన రోజును జాతీయ ఐక్యతాదినంగా జరుపుకుంటున్నామని ఎం సుధాకర్ బాబు గారు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ,ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్,ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ సూర్యప్రకాష్ రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి,ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ భాష,జాన్ సదానందం, అబ్దుల్ హై వార్డు ఇన్చార్జీలు ఎన్ సుంకన్న,కేశవ రెడ్డి,హుస్సేన్, రంగస్వామి,దస్తగిరి మొదలగువారు పాల్గొన్నారు.

## ఆర్టిడి కాలేజీలోసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలు




**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్ లో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈరోజు ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్. తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తన అసాధారణ దార్శనికత, మొక్కువోని ధైర్యం, అమోఘమైన దౌత్య నైపుణ్యంతో 565 స్వతంత్ర సంస్థానాలన్నింటిని మన జాతీయ జెండా కిందికి తీసుకు రావడంలో ఆయన కృషి మరువలేనిదని, విశాల భారతావనిని ఏకం చేసిన వ్యక్తి అని కొనియాడుతూ, స్వతంత్ర భారతదేశంలో,మొదటి కేంద్ర హోం మంత్రిగా ఉప ప్రధానిగా ఆయన మన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని జాతీయ సమైక్యత దినోత్సవం గా 2014 సంవత్సరం అక్టోబర్ 31 నుండి భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ,వైస్ ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.


## గవాయి పై దాడి దళితుల ఆత్మగౌరవం పై దాడి.చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం.



**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 31 కర్నూలు** గవాయిపై దాడి దళితుల ఆత్మగౌరవంపై దాడి చేసినట్లు అయిందని, అందరూ ముక్తకంఠంతో ఖండిద్దాం.అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి పై దాడి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ముక్తకంఠంతో ఖండించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. ఈరోజు కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో నవంబర్ ఒకటో తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేయి చేయి కలిపి దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ క్యాండిల్ వెలిగించి కార్యక్రమ స్ఫూర్తిని రగిలించారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పై దాడి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లు అయ్యిందని దళితుల ఆత్మగౌరవాన్ని తెలంగాణ రాజధాని హైదరాబాదు నగరంలో నవంబర్ ఒకటో తేదీన మహా ప్రదర్శన విజయవంతనికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## తోలాపి పాఠశాల ఆవరణంలో సహాయక చర్యలు

- ఇటీవల వర్షాలకు చెరువులను తలపించిన పాఠశాల ప్రాంగణం
- ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నీటిని తోడించిన ఆర్.ఎం.బి జె.ఈ పీటీ రాజు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఇటీవల మొందా తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాలకు పొందూరు మండలం తోలాపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణం వర్షపు నీరు చేరి చెరువులను తలపించింది. దీంతో పాఠశాల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ఆర్.ఎం.బి జె.ఈ పీటీ రాజు సిబ్బంది తో మోటార్ సహాయంతో నీటిని తోడించారు. ఎటువంటి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు.

## తుఫాన్ ప్రభావంతో నీటి నిల్వలు వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు...!



**దుత్తలూరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి )డి ప్రసాద్** దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో గుంటలలో నీరు నిల్వ ఉండటం వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుత్తలూరు ఆసుపత్రి డాక్టర్ ఆయుబ్ అప్సర్ సూచించారు మండల పరిధిలోని రాచవారి పల్లి లో ఇంటింటికి తిరుగుతూ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించారు నీటి నిల్వను కిందకి వదిలేసి బ్లీచింగ్ చెల్లించారు సిజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు ఇంటి దగ్గరలో నీటి నిలువలు ఉంచడం వల్ల దోమలు అభివృద్ధి చెందుతాయని దోమకాటు ద్వారా మలేరియా టైఫాయిడ్ డెంగు అనేక వ్యాధులు వ్యపిస్తాయని నీటి నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నెలో బీభత్సం గోడ కూలి మహిళ మృతి...



**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ప్రతినిధి శ్రీరామ్)** మండలంలోని కోపర్తి గ్రామం, హరింద్రనగర్‌కు చెందిన కొట్లూరు శివమ్మ (52) అనే మహిళ అప్రమత్తత లేకుండా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె భర్త లేట్ బాలసుబ్బయ్య.వివరాల ప్రకారం, నిన్న (31.10.2025) ఉదయం సుమారు 7.30గంటల సమయంలో శివమ్మ ఇంట్లో గోడకు వేలాడదీసిన షర్ట్‌లో ఉన్న డబ్బులు తీసుకునే ప్రయత్నంలో గోడ ఆకస్మికంగా కూలిపోయింది. ఆ గోడ శివమ్మతో పాటు ఆమె అత్త కొట్లూరు నారాయణమ్మపై పడింది.తీవ్ర గాయాలపాలైన ఇద్దరినీ స్థానికులు అక్కడి నుంచి తక్షణమే దారిన వెళ్తున్న వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న శివమ్మ గాయాల తీవ్రతను తట్టుకోలేక ఉదయం 10.57 గంటలకు మృతిచెందింది. నారాయణమ్మ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారని కుటుంబసభ్యులు తెలిపారు.

## యువతకు పుట్టగొడుగుల ఉత్పత్తి పైన శిక్షణా కార్యక్రమం..



**మర్రిపాడు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి న్యూస్ )** చదువుకున్న యువకులకు ఆర్య పథకం క్రింద నవంబర్ 3,4 తేదీలలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరులో పుట్టగొడుగుల ఉత్పత్తిపైన రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తునట్లు సమన్వయకర్త డా. జి. ఎల్. శివ జ్యోతి గారు తెలిపారు. ఆర్య పథకంలో భాగంగ గ్రామీణ యువతకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో డా. డి. విజయ్ కుమార్ నాయక్, శాస్త్రవేత్త నెల్లూరు జిల్లాకు అనువైన పాల పుట్టగొడుగులు, ముత్యపుచిప్ప పుట్టగొడుగుల ఉత్పత్తిపైన తరగతిగదిలోనూ మరియు క్షేత్ర స్థాయిలోను శిక్షణ ఇవ్వనున్నారు. యువత మరియు మహిళలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ముందుగా పేరు నమోదుచేసుకోవడానికి 9490004254 నంబర్ కి సంప్రదించాలి.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలోజాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు






**రాయచోటి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలో శుక్రవారం నాడు,ఉక్కు మనిషి , భారతరత్న సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని సుమారు ఐదు వందల అరవై సంస్థానాలను విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్గారికే దక్కుతుందని తెలియజేశారు . ప్రతి విద్యార్థి దేశ చరిత్రను , స్వాతంత్ర పోరాట యోధుల విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని అందువలన ప్రపంచ నలుమూలల నుండి విదేశీయులు, భారతీయ సనాతన సాంప్రదాయాలను తెలుసుకొని ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రత,అంతర్గత భద్రతను కాపాడడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు . భారతదేశం కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు భారతీయులందరూ ఒక్కటే అనే భావన సంస్థానాల విలీనం వలన సాధ్యమైందని అభిప్రాయపడ్డారు . దేశ ఏకీకరణ స్ఫూర్తి ని కలిగించటానికి జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ ను అందరి చేత చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి.ప్రతాప్ రావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరులైన పోలీస్ వారికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కాకర్ల..

ఉదయగిరిలో జాతీయ పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

అమరులైన పోలీసు వీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి ఎమ్మెల్యే సురేష్

ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నోవా బ్లడ్ సెంటర్ సహకారంతో పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరము ఏర్పాటు..!




**ఉదయగిరి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పోలీస్ సంస్మరణ వారోత్సవాలు మరియు జాతీయ ఐక్యత - 2025 దినోత్సవం ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్. వెంకట్రావు గారి ఆధ్వర్యంలో, నోవా బ్లడ్ సెంటర్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు హాజరై రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏస్వాతంత్రం వచ్చినప్పటి నుండి విధి నిర్వహణలో ఇప్పటి వరకు 36వేల మంది పోలీస్ సిబ్బంది ప్రాణాలను అర్పించగా వారి త్యాగాలను గౌరవించుకుంటూ మాన్యశ్రీ గౌరవ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారు వారి పేర్లతో కూడిన నేషనల్ పోలీస్ మెమోరియల్ ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేసి, జాతికి అంకితం చేశారని, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ పోలీస్ వారి త్యాగనిరతిని ప్రశంసిస్తూ, అమరు అమరులైన పోలీస్ వీరులను స్మరిస్తూ వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్పునిచ్చారని తెలిపారు. వారి బాటలోనే మేము కూడా అమరులైన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న పోలీసు సిబ్బంది త్యాగాలు అపూర్వమైనవి, అమరులైన వారి త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పోలీసులు సమాజానికి రక్షణ కవచంలా ఉంటారని, వారి సేవలు ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసు వ్యవస్థ పట్ల గౌరవభావం కలిగి ఉండి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమము ముందుగా ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ఎనిమిది మండలాల పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు కలిసి ర్యాలీగా బయలుదేరి "పోలీస్ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి చేరుకొని అక్కడ స్మారకార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనేక మంది పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, నోవా బ్లడ్ సెంటర్ వాలంటీర్లు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో అనేకమంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

# పులుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత...





**రుద్రవరం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ...ఎఫ్‌డి పీటీ - బి. విజయ్ కుమార్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్‌డి పీటీ)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి. విజయ్ కుమార్ మొట్టమొదటిసారిగా రుద్రవరం రేంజ్‌లో పర్యటించారు. రుద్రవరం పరిధిలో ఉన్న పరిస్థితులను, అటవీ సంరక్షణ చర్యలను సమీక్షించేందుకు ఆయన పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రుద్రవరం, ఇతర వర్క్ సీయర్ అధికారులతో కలిసి రుద్రవరం పరిధిలోని పనులు, అహోబిలం వైపు గల ప్రాంతాలలో అటవీ సంరక్షణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజ్ చాలా ఏళ్లుగా నల్లమల అడవులలో ఎర్రచందనం కలిగిన ఏరియాలలో ఒకే ఒక్క రేంజ్ అని, మంచి వన్యప్రాణుల ఆవాసాలు ఉన్న ప్రదేశమని ఆయన పేర్కొన్నారు. రుద్రవరం వంటి ప్రదేశాలలో ప్రొటెక్షన్ మెరుగుపరచాలని, దీనికోసం క్షేత్రస్థాయి అధికారుల నుండి డిప్యూటీ డైరెక్టర్ వరకు అందరినీ సమన్వయం చేయాలని తెలిపారు. అడవిపై దాడి చేసి, పోచింగ్ చేసి, జంతువులను చంపడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోచింగ్‌ను అరికట్టడానికి టెక్నాలజీని, డ్రోన్‌లను ఉపయోగించనున్నట్లు, కొత్త టెక్నాలజీతో పాటు ఇంటెలిజెన్స్‌ను పెంచనున్నట్లు తెలిపారు. కొండల్లో సాయుధ దళాలను రంగంలోకి దించుతామని, ఎటువంటి నేరాలు జరిగినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సిబ్బందిలో సహకరించని వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే చిన్న స్థాయిలో గ్రామ స్థాయిలోని వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన నాయకులను కూడా అడవి, వన్యప్రాణులకు సంబంధించిన నేరాలపై దృష్టి ఉంచాలని కోరారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక అటవీ క్షేత్రాది కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సీఏ ఎం పి ఏ స్కీం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీలో1 లక్ష2600 మొక్కలు వేప ఇప్ప , జుట్టేగు, నారేపి, నేరేడు ,ఎర్రచందనం, మొక్కలను పరిశీలించి ప్రైమరీ బ్రెడ్లను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు,ఆయన వెంట సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.


# రహదారి నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించండి..

**జిల్లా జడ్జి అమ్మన్న రాజా**




**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా జడ్జి అమ్మన్న రాజా పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. ప్రజలకు డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులపై, ట్రాఫిక్ నిబంధనలపై న్యాయశాఖ, పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా, సీనియర్ సివిల్ జడ్జి శైలజ, జె ఎఫ్ సి ఎం భాస్కర్, డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు డ్రగ్స్ పై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్స్, పొగాకు, గుట్కా వంటి వ్యసనాలకు యువత బానిస కారాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, టౌన్ సిఐ యుగంధర్, పోలీస్ సిబ్బంది, బార అసోసియేషన్ ప్రెసిడెంట్ శివరామిరెడ్డి, ఏపీపీ శివప్రసాద్, సీనియర్ న్యాయవాదులు పి సూర్యనారాయణ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రమాదేవి, నీలకంఠేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కారాలు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** భారతరత్న ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని బాలాజీ నగర్ లో విశ్వశాంతి హై స్కూల్ లో ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందంతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై సర్దార్ వల్లభాయ్ పటేల్ కి జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం దేశపు తొలి ఉప ప్రధానిగా హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి 550 కన్నా ఎక్కువగా ఉన్న రాజరికపు స్వదేశీ సంస్థానాలను చెక్కుచెదరని సంకల్పంతో దౌత్య నీతితో దీర్ఘ దృష్టితో ఉక్కు సంకల్పంతో విలీనం చేసిన సమైక్య భారత అవని ఆవిష్కరించిన ఐక్యత మూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ వారి ధైర్య సాహసాలు నాయకత్వ లక్షణాలు అంకితభావం క్రమశిక్షణ దేశభక్తి నిలువెత్తు రూపం సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత సమగ్రతే గొప్పదని చాటి చెప్పిన వారి అసంచల దేశభక్తి విద్యార్థులకు యువతకు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం వారు స్వాతంత్ర పోరాటంలో గాంధీజీతో కలిసి చేసిన ఉద్యమాలు మరియు స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన మహా నేత ఉప ప్రధానిగా కేవలం రెండున్నర సంవత్సరాలలో సమర్థ పాలకులుగా భారతీయుల గుండెలలో చిరస్మయుడుగా నిలిచిపోయారు వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం గా రాష్ట్రీయ ఏకతా దివాసుగా జరుపుకుంటూ భారతీయులలో యువకులలో ఐక్యత భావాన్ని దేశభక్తిని స్ఫూర్తిగా పొందేందుకు కార్యక్రమాలు చేస్తున్నరని తెలియజేయడం జరిగింది.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**- మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్**




**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరికి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన మరియు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మైదుకూరుపోలీసు సిబ్బంది మరియు మేధా కళాశాల విద్యార్థులతో కలిసి రన్ ఫర్ యూనిటీని డిఎస్పి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని, వ్యక్తిగత అభిప్రాయులకన్నా దేశ సమైక్యత స్థిరత్వమే తనకు ముఖ్యమని ఆయన ఆచరణ చూపించారని డిఎస్పి పేర్కొన్నారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు వెన్నుముక లాంటి అఖిల భారత సివిల్ సర్వీస్కు సర్దార్ వల్లభాయ్ పటేల్ రూపకల్పన చేశారని ఆయన తెలిపారు. పటేల్ గొప్ప పరిష్కార కర్త ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రమణారెడ్డి, ఎస్సై చిరంజీవి పోలీసు సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే:



**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** సూపరిండెంట్ డాక్టర్ సుజాత ఆళ్లగడ్డ శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులు ఎస్ జి ఎఫ్ ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అండర్ 17 బాలికలు రిశ్వ హర్షిని , మధు వర్షిని గతంలో రిశ్వహర్షిని మంగళగిరిలో రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో ఛాంపియన్షిప్ గా మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగిన సౌజన్ జోన్ ( కడప కర్నూలు అనంతపురం, చిత్తూరు నెల్లూరు ) పోటీలలో పాల్గొనడం జరిగినది అండర్ 14 బాలురు హేమంత్ నాయక్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగే సౌజన్ పోటీలకు నవంబరు 1 తేదీ నుండి 6 తేదీ వరకు కడపలో జరిగే పోటీలలో పాల్గొంటాడు. భద్ర ( ప్రాపబిల్స్ ) రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మన ఆళ్లగడ్డ నుండి మొట్టమొదటిసారిగా అమ్మాయిలు క్రికెట్ సెలెక్ట్ కావడం ఎంతో గర్వించ దగ్గ విషయమని రిశ్వ హర్షిని , మధు వర్షిని ఇద్దరూ కూడా అక్క చెల్లెలు అని వారిని ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులు నాగేశ్వరరావు, కళ్యాణి దేవి ని మనం ఎంతో అభినందించాలి అని డాక్టర్ సుజాత అన్నారు .క్రీడలు శారీరక దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కావున ప్రతి ఒక్క తల్లితండ్రులు వారి పిల్లలకు విద్యతో పాటు క్రీడలను కూడా అలవాటు చేయాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన విద్యా ఉద్యోగ అవకాశాలలో రాష్ట్ర ప్రభుత్వం 3% రిజర్వేషన్లు కూడా కల్పించడం అనేది జరిగిందని, అలాగే ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్ ఆర్ అకాడమీ ముఖ్యంగా క్రీడాకారుల అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని వర్ణించలేము అని రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను మరొక్కసారి డాక్టర్ సుజాత ప్రత్యేకంగా అభినందించారు అలాగే క్రీడల అభివృద్ధి ఆర్ఆర్ అకాడమీకి సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కోచ్ సుబ్బరాయుడును క్రీడాకారులకు కోసం ఆయన పడుతున్న శ్రమ కృషి అనిర్వచమైనదని కోచ్ సుబ్బారాయుడును ప్రత్యేకంగా డాక్టర్ అభినందించడం జరిగింది.

# అర్హులైన లబ్ధిదారులు నూతన గృహాలు కొరకు దరఖాస్తు చేసుకోండి


**హౌసింగ్ ఏఈ మారుతిలి**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి మరియు గుంతకల్ మండలము ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీన్ 2.0 పథకం కింద నూతన గృహాలు మంజూరు కొరకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు శ్వీకరిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ.మారుతి తెలిపారు. మండలం లోని అర్హులైన లబ్దిదారులు స్థానిక సచివాలయాల లేదా హౌసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి హౌసింగ్ అధికారులకు గానీ లేదా ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గృహాల మంజూరు కొరకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందజేయాల్సినవి ఏమనగా 1)లబ్దిదారుని మరియు జీవిత భాగస్వామి యొక్క ఆధార్ కార్డులు 2) బియ్యం కార్డు 3)బ్యాంక్ ఖాతా(ఆధార్ లింక్) 4)కుల ధ్రువీకరణ పత్రం 5)ఆదాయ ధ్రువీకరణ పత్రం 6)రిజిస్టర్ పత్రం /ఆన్ లైన్ పొజిషన్ సర్టిఫికెట్ 7)జాబ్ కార్డు వీటిని సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతుల్ని ఆదుకోండి

**- అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**



**అక్టోబర్ 31 కమాల్ బాష ప్రజా జ్యోతి న్యూస్ దువ్వూరు మండలం కడప జిల్లా.** మొంథా తుఫాను సృష్టించిన బీభత్సంతో దువ్వూరు మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తహసిల్దార్ సంజీవరెడ్డి, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం దువ్వూరులో తహసిల్దార్ సంజీవరెడ్డి,వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి లను కలిసి తుఫాను నష్టం వివరాలతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలో రైతులు సాగుచేసిన వరిపంట నేలటూరు, పెద్ద జొన్నవరం, జిల్లెల్ల, కాన గూడూరు, మాచనపల్లె గ్రామలలో రైతులు సాగుచేసిన పంటలు కుందునది ప్రాంతంలో రాజోలినుంచి వచ్చిన తీవ్ర వరద నీటితో మునిగాయని వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని వినతి పత్రంలో కోరాడు. అలాగే రామాపురం మీర్జాఖాన్ పల్లె గొల్లపల్లె, గుడిపాడు, చల్లబసాయపల్లె, మనేరాం పల్లె, చిన్న సింగన పల్లె,మదిరేపల్లె, దాసరి పల్లె, నీలాపురం, మూడిండ్ల పల్లె, వెంకుపల్లె,దువ్వూరు తదితర గ్రామాలలో మినుము, కె.పీ. ఉల్లి, వేరుశనగ, మొక్కజొన్న పంటలు సాగు చేశారని, అక్టోబర్ నెలలో భారీగా వర్షాలు కురవడంతో పంటకు తేమశాతం ఎక్కువ పంట కుళ్ళిపోవడం జరిగిందని, వినతి పత్రంలో అధికారులను కోరారు... తుఫాను ప్రభావిత గ్రామాలలో వేగంగా పర్యటించి ప్రజలకు అండగా నిలబడాలి. పంట నష్టం అంచనా కోసం సచివాలయ ఉద్యోగుల సహకారాన్ని తీసుకుని, క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న ప్రతి పైరు సాగు చేసిన రైతులకు న్యాయం జరిగేలా పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు అధిక మొత్తంలో పంట నష్ట పరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తక్షణం రైతులకు పంట నష్టపరిహారం వచ్చేలా చూడాలని అఖిల భారత రెడ్డి సంఘం ప్రతినిధులు కోరారు.

# ఏఐటీయూసీ యూనియన్ 1919 అక్టోబర్ 31 తేదీన ప్రారంభించి నేటికీ 106 సంవత్సరాలు




**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** నేడు విద్యుత్ శాఖ యూనియన్ ఆధ్వర్యంలో పొద్దుటూరు డివిజన్ నందు ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో రీజినల్ అధ్యక్షులు ఈడెం లక్ష్మీనారాయణ డివిజనల్ గౌరవ అధ్యక్షులు సుబ్బరాయుడు డివిజనల్ అధ్యక్షులు వై ఆదినారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి విజయ్ శేఖర్, కాంట్రాక్టు కార్మికుల విభాగం నుండి జి. నాగరత్నాచారి, ఎనర్జీ అసిస్టెంట్స్ విభాగం సభ్యులు రామ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్స్ విభాగం నుండి జమాల్ బాషా బిల్ రీడర్స్ విభాగం నుండి రాజగోపాల్ రెడ్డి, తదితర విభాగ సభ్యులు పాల్గొన్నారు. ఈ విజయోత్సవం కార్యక్రమం విజయవంతం చేసిన వారందరికీ డివిజన్ తరపున అభినందన ధన్యవాదములు తెలియజేశారు.

# దేశ సమగ్రత, ఐక్యతకు కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సంకల్పాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

– జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

జాతీయ సమైక్యత పరుగును.. జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

ప్రజలందరూ ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెందేలా అందరూ పాటు పడాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆకాంక్ష

**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన సంకల్పాన్ని యువత స్ఫూర్తి గా తీసుకోవాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్ అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్.పి. 'రన్ ఫర్ యూనిటీ' పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ...భారతదేశాన్ని ఏకీకరణ చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్నిదేశ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. ఏక్తా దివస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించుకునే నేపథ్యం వివరించారు. చాలా పోరాటాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. పటేల్ హోం మంత్రి స్ధానంలో బాగా కృషి చేశారన్నారు. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన దేశంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచేలా కలిసికట్టుగా పాటు పడాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వతంత్రంగా(హైదరాబాద్, జునాగడ్) ఉన్న సంస్థానాలన్నింటిని దేశంలో విలీనం చేసి సుస్థిరమైన దేశంగా తయారు చేయడంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కీలక పాత్ర వహించారన్నారు. పటేల్ పలు ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. భారత దేశ హోంశాఖ మంత్రిగాను, ఉప ప్రధాని భాధ్యతలు నిర్వహించారన్నారు. పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1991 లో భారత రత్న బిరుదు ఇచ్చి సత్కరించారన్నారు. ప్రస్తుత భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచంలోనే అతి ఎత్తైన (గుజరాత్ లోని నర్మద తీరంలో 183 మీటర్ల ఎత్తులో) పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించారన్నారు. భారతదేశపు ఉక్కుమనిషి సర్ధార్ వల్లబాయ్ పటేల్ యొక్క జన్మదినోత్సవం, రాష్ట్రీయ ఏక్తా దివస్ సంధర్భంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏక్తా దివస్ సందర్భంగా ప్రజలందరికి జిల్లా పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పటేల్ సందేశాన్నిస్ఫూర్తిగా తీసుకుని ప్రజలు పాటించాలన్నారు. దేశం యొక్క సమగ్రత, ఐక్యతకు పటేల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. భద్రత, సమగ్రత పరంగా అందరము కలిసి సమైక్యంగా భారతదేశాన్ని రక్షించుకుంటామని అక్టోబర్ 31 ని ఐక్యతా దినంగా జరుపుకుంటున్నామన్నారు. రన్ లో పాల్గొన్న వారందరిచే క్రింది విధంగా ప్రతిజ్ఞను చేయించారు."దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి స్వయంగా అంకితమవుతామని అంతేకాక ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషి చేస్తానని సత్యనిష్టతో ప్రతిజ్ఞ చేస్తున్నామని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ యొక్క దార్శనికత చర్య వల్ల లభ్యమైన నా దేశ ఏకీకరణ స్ఫూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంతే గాక నా దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటును అందిస్తామని సత్యనిష్టతో తీర్మానం చేస్తున్నాము." అని ప్రతిజ్ఞ చేశారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సంధర్భంగా పాటిస్తున్న " ఏక్తా దివస్" ను పురస్కరించుకుని ఉదయం జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన పరుగును జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పరుగు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, ఎస్.పి బంగ్లా, రాజారెడ్డి వీధి మీదుగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. విజేతల వివరాలు: బాలుర విభాగం 1. జి.శివశంకర్, వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడప. 2. ఎ.భవాని శంకర్, వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడప. 3. ఎస్.రోహిత్, వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడప. బాలికల విభాగం: 1. హాసిని, రాజేశ్వరి, వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడప. 2. ఎ.గౌరీ పరమేశ్వరి, వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడప.3. పి.జె నందిని, వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడప. డి.ఎ.ఆర్ కడప: 1. తిరుపతి రెడ్డి (పి.సి 2970) 2. అప్పలనాయుడు, ఆర్.ఎస్.ఐ 3. రాజమోహన్ రెడ్డి, (పి.సి 442) పోలీస్ ఆఫీసర్స్ విభాగం : 1. జి.సుబ్బారావు, కడప టూ టౌన్ సి.ఐ2, అబ్దుల్ కరీమ్, డి.ఎస్.పి, డి.టి.సి కడప. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు, ఎ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ బి.రమణయ్య గారు, ఎస్.బి డి.ఎస్.పి శ్రీ ఎన్.సుధాకర్ గారు, ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీమ్, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేర యువ భారత్ ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు.

**అక్టోబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వి.ఆర్.సి సెంటర్ నుండి పటేల్ విగ్రహం వరకు మహా పాదయాత్ర. నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి సెంటర్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు "జాతీయ ఏకతా దినోత్సవం" సందర్భంగా మేర యువ భారత్, ఎన్.ఎస్.ఎస్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ శ్రీ నందన్, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసులు, రిజిస్ట్రార్ శ్రీమతి సునీత, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ పి. సురేంద్ర రెడ్డి, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా. ఉదయ్ శంకర్, యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకట సుబ్బారెడ్డి, కమ్యూనికేషన్ అధికారి హరికృష్ణ, సెట్నెల్ సిఇఓ నాగేశ్వరరావు, మేనేజర్ శ్రీనివాసులు, ఆర్ఐఓ వరప్రసాద్, యూనిటీ మార్చ్ కమిటీ సభ్యులు యశ్వంత్ సింగ్, ఫణిరాజ్, రాజశేఖర్ తదితరులు




పాల్గొన్నారు. విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ ఏకతా శపథం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు "ఒక భారత్ – శ్రేష్ఠ భారత్" నినాదాలతో పాదయాత్రను మరింత ఉత్సాహంగా మార్చారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ "దేశ సమగ్రతకు పునాది వేసిన లౌహ పురుషుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి అపారమైంది. ఆయన ఆలోచనలతో నేటి భారత ఏకతా పునర్నిర్మాణం సాధ్యమైంది. ప్రతి యువకుడు పటేల్ ఆదర్శాలను అనుసరించి దేశాభివృద్ధికి కృషి చేయాలి" అన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసులు మాట్లాడుతూ "సర్దార్ పటేల్ కేవలం రాజకీయ నేత కాదు, భారత ఐక్యతకు ప్రతీక. ఆయన స్ఫూర్తితో యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలి" అని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రదర్శించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి మేర యువ భారత్ మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, యూనివర్సిటీ అధికారులు, కళాశాల ప్రతినిధులు ప్రత్యేక కృషి చేశారు.

# కార్మికుల హక్కుల కోసం ఆవిర్భవించినదే ఏఐటీయూసీ

:సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్

**గుంతకల్లు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**: మనదేశంలో 106 సంవత్సరాల కిందట కార్మికుల హక్కుల కోసం ఆవిర్భవించినది అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) పురుడు పోసుకుందని మాజీ ఏఐటీయూసీ మండల కార్యదర్శి ప్రస్తుతం సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్. గోపీనాథ్ అన్నారు.కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న ఏఐటీయూసీ ఎర్రజెండా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్మికులకు కర్షకులకు విప్లవ వందనాలతో శుభాకాంక్షలు ఎస్ గోపినాథ్ తెలియజేశారు. శుక్రవారం గుంతకల్లు సిపిఐ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆవిర్భా వ దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమా నికి ఎఐటియుసి మండల అధ్యక్షుడు తలారి సురేష్ అధ్యక్షతన ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ సీనియర్ నాయకులు గురు స్వామి చెన్నకేశవుల చేతి మీదుగా పథకావిష్కరణ జరిగింది. ముఖ్య ఆహ్వానితులుగా.. మాజీ ఏఐటీయూసీ మండల కార్యదర్శి ప్రస్తుతం సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనా థ్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఐ రూరల్ కార్యదర్శి సహాయ కార్యదర్శి రాము రాయల్, రామాంజనేయులు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు,ఏఐఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోదు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పదాల ఘటానుల క్రింద పడి నలిగిపో తున్న భారత కార్మిక వర్గానికి ఒక వెలుగు రేఖల మొట్టమొద టి కేంద్ర కార్మిక సంఘం ఏఐటి యుసి 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిం దని దేశంలో కార్మిక హక్కుల కోసం.. కార్మికులకు పని గంటలు తగ్గించాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని ఎర్రజెండా చేతబట్టి బ్రిటిష్ సామ్రాజవాదు లను గడగడలాడించినటు వంటి జెండా ఎఐటియుసి కానీ నేడు పరిపాలిస్తున్నటు వంటి పాలకవర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు పొట్ట కొట్టే విధంగా 4 లేబర్ కోడ్ లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునర్దించాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికు లకు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాల ని,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,అదే విధంగా స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ పరిరక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ




కార్యక్రమంలో ఏఐటియుసి మండల ఉపాధ్యక్షులు మల్లయ్య,ఆటో యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అంజి,శివ.. ఆటో యూనియన్ మండల ఉపాధ్యక్షులు సూర్య నారాయణ, లైటింగ్ డిపార్ట్మెం ట్ భాష,ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్ చిన్ని.. రాజేంద్రనగర్ శాఖ కార్యదర్శి నందు,ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో "విటరాగా స్మార్ట్ హోమ్స్" ఘనంగా ప్రారంభం..

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గారితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం..!

యువ ఎంటర్ప్రెన్యూనర్స్ వ్యాపార రంగంలో ముందుకు రావాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు పిలుపు..!

ఉదయగిరి నియోజకవర్గం లో చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనపై ఎమ్మెల్యే కాకర్ల ప్రోత్సాహం..!







**నెల్లూరు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్, జగదీశ్ నగర్ 3వ వీధి సమీపంలో వింజమూరు మండలం, నల్గొండ ప్రాంతమునకు చెందిన లెక్కల ప్రసాద్ – శ్రీమతి పార్వతి గార్లు నూతనంగా స్థాపించిన "విటరాగా స్మార్ట్ హోమ్స్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయులైన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు మరియు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గారు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు మాట్లాడుతూ ు లెక్కల ప్రసాద్, పార్వతి దంపతులు నెల్లూరు నగరంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ హోమ్స్ ప్రాజెక్టును ప్రారంభించడం అభినందనీయం అని పేర్కొన్నారు. వీరి వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ, జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని, తమ ప్రతిభను ఉపయోగించి బెంగళూరు, హైదరాబాద్ వంటి మహా నగరాలతో పాటు నెల్లూరు వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో, కూడా కొత్త వ్యాపారాలను స్థాపించాలని సూచించారు. వ్యాపారాల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యంగా, మన సొంత నియోజకవర్గమైన ఉదయగిరిలో కూడా చిన్న, మధ్యతరహా పరిశ్రమలను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపార వేత్తలు, స్నేహితులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని లెక్కల ప్రసాద్, పార్వతి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రికెట్ క్రీడాకారున్ని అభినందించిన ఎస్ పి వై రెడ్డి కూతురు సుజల రెడ్డి



**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ శ్రీ సోముల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ నుండి కర్నూలు జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైనటువంటి డి. హేమంత్ నాయక్ క్రీడాకారున్ని, కోచ్ సుబ్బారాయుడు ను శ్రీ ఎస్పీ వై రెడ్డి ఇండస్ట్రియల్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎస్ పి వై సుజల రెడ్డి అభినందిస్తూ 1 వ తేదీ నుండి కడపలో జరిగేటువంటి సౌత్ జోన్ ( కడప కర్నూలు అనంతపురం చిత్తూరు నెల్లూరు )పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని సౌజన్ జట్టు ఎంపిక కావాలని ఆశీర్వదిస్తూ ఆళ్లగడ్డ నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఎస్పీ.వై.రెడ్డి నంది అకాడమీ లో ఉన్నత స్థాయిలో క్రికెట్ ఆడే విధంగా ప్రత్యేక శిక్షణ కోచ్ ప్రసన్నకుమార్ తర్ఫీదును అందిస్తామని ఆళ్లగడ్డ నంద్యాల మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎస్పీవై రెడ్డి కూతురు సుజల అన్నారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ: ..




**రుద్రవరం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ప్రిన్సిపల్,సంగేపు నాగేశ్వర రావు. విజయవాడలో అక్టోబర్ 21, 22, 23 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో, రుద్రవరం ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థిని ఐ. మహేశ్వరీ అద్భుత ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. పాఠశాల విద్యార్థులు క్రీడలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం అని పేర్కొన్నారు. జె.డీ శైహేరా సుల్తానా ,జిల్లా విద్యాధికారి శజనార్ధన్ రెడ్డి , శంకర్ ప్రసాద్ మండల విద్యశాఖాధికారులు,అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. మరి ముఖ్యంగా ఈ విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు నీ ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విద్యార్థినిని, ఉపాధ్యాయ బృందం, సహ విద్యార్థులు హర్షంగా అభినందించారు.

## కల్తీ మద్యాన్ని అరికట్టేందుకే 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్



**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ఎక్సైజ్ సిఐ విజయకుమార్ కల్తీ మద్యానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను తీసుకువచ్చిందని ఆళ్లగడ్డ ఎక్సైజ్ సిఐ వై విజయకుమార్ తెలిపారు.శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలో ని ఎక్సేంజ్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తిమద్యం నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఇందులో భాగంగానే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకువచ్చిందన్నారు. యాప్ డౌన్లోడ్ చేసుకొని ఎవరైనా మద్యం వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మద్యం ఎక్కడ తయారు చేశారు? పరిమాణం ఎంత? ధర ఎంత? కంపెనీ పేరు,ఏ మద్యం దుకాణంలో విక్రయించారు అని వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా మద్యం దుకాణదారులు కూడా ప్రతి మద్యం బాటిల్ ను స్కాన్ చేసి విక్రయించాలని చెప్పారు. బెల్ట్ షాపుల నిర్మూలన దిశగా ఎక్సైజ్ అధికారులు అన్ని చర్యలు చేపట్టారని తెలిపారు. మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు రుజువైతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా కల్తిమద్యం విక్ర హించినట్లు, సారా తయారు చేస్తున్నట్లు, డ్రగ్స్, గంజాయి తదితర నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే 9440902587 నెంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల నకిలీ మద్యం ఉదంతాలు వెలుగులోకి వచ్చినందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా సీఐ విజయ్ కుమార్ తెలియజేశారు.

## రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథికి ఘన స్వాగతం



**నెల్లూరు, అక్టోబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఒక రోజు పర్యటన నిమిత్తం నెల్లూరు మినర్వా గ్రాండ్ కు చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్..తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువా కప్పి మంత్రిని సత్కరించారు. వీరితో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు

## సోమశిల కు పోటెత్తుతున్న వరద



**అక్టోబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్ట్ అధికారులు. పరవళ్లు తొక్కుతూ పెన్నాకు వస్తున్న వరద ప్రవాహం. నదీ పరీవాహక లోతట్టు ప్రాంతాలకు పొంచి ఉన్న ముప్పు. అధికారులను ,టీడీపీ శ్రేణులను అప్రమత్తం చేసిన మంత్రి నారాయణ. వరదపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేస్తున్న మంత్రి. మంత్రి నారాయణ ఆదేశాలతో వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న టీడీపీ నేతలు . అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ప్రభావిత ప్రాంత వాసులకు విజ్ఞప్తి .జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్ లలో లోతట్టు ప్రాంతాల్లోని నివాసప్రాంతాల ను తాకిన వరద నీరు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించిన టీడీపీ నేతలు. ఎప్పటికప్పుడు వరదనీటిని అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన మంత్రి . సమన్వయంతో పనిచేసి వరద ముప్పును తప్పించాలని అధికారులను ఆదేశించిన మంత్రి నారాయణ ..

# మన్నేటి కృషితో రైతు కళ్ళలో ఆనందం.....







**ఉదయగిరి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజక వర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు మరియు సహకారం తో ఉదయగిరి మండల తెలుగు దేశం పార్టీ యూత్ నాయకుడు గానుగపంట నారాయణ రెడ్డి ,కొండాయపాలెం తెలుగుదేశం పార్టీ నాయకుడు రాయనూతల బాలేంకటయ్య ఆధ్వర్యంలో ఉదయగిరి మండలం కొండాయపాలెం గ్రామ పంచాయతీలోనీ వెంకట్రావుపల్లి చెరువు కు నీళ్లు తీసుకుని వచ్చే బోడబండ కాలువ బోడబండ బ్రిడ్జి దగ్గర నుంచి నేలటూరి చెరువు , మిట్టపల్లి చెరువు ,గన్నేపల్లి చెరువు, సర్వరాబాద్ చెరువు ల దగ్గర కాలువ గండ్లు పూడ్చడం జరిగింది. చిట్ట చివరన ఉన్న వెంకట్రావుపల్లి చెరువుకు నీరు చేరుకుంటున్నాయి. ఇదేవిధంగా నీరు వచ్చి చేరితే 3 నుంచి 4 రోజులలో వెంకట్రావుపల్లి చెరువు అలుగు పారుతుంది. ఈ చెరువు నిండడంతో ఉదయగిరి మండలం చెరువులన్నీ నిండు కుండ లా తలపిస్తాయి. ఈ యొక్క అవకాశాన్ని కల్పించిన శాసనసభ్యులు కాకర్ల సురేష్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డికి కొండాయపాలెం పంచాయతీ రైతులు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సత్రం పేరును మార్చడంపై ముదిరిన వివాదం







**తాళ్లపూడి,అక్టోబర్31,ప్రజాజ్యోతి న్యూస్** సత్రం పేరు విషయంలో చినికి చినికి గాలి వానలాగ మారుతున్న తాళ్లపూడి చందా సత్రం వివాదం. ఆర్యవైశ్య సత్రం వివాదం ముదిరి మరింత పాకన పడింది. కొంతమంది దుష్టశక్తులు ఆర్య వైశ్యులను తప్పుదోవ పట్టించి మాలో మాకు గొడవలు సృష్టించేలా ప్రయత్నిస్తున్నారని ఆర్యవైశ్య తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ గోకవరపు బాబులు ధ్వజమెత్తారు. శిథిలావస్థ లో ఉన్న చందా సత్రాన్ని 2023 లో మా కమిటీ సభ్యులు మరియు పెద్దల సహకారంతో అన్ని కులాల వారికి ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మాంసాహారాలు పెట్టకూడదనే అంశంపై కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపాన్ని కంకిపాటి ఏసి ఫంక్షన్ హాలుగా మార్చడం జరిగిందని అన్నారు. కానీ ఆర్యవైశ్య సభ్యులు పాత పేరుని కంటిన్యూ చేయాలని కోరగా, బ్రాహ్మణ సంఘం వారు ఆర్యవైశ్య కళ్యాణ మండపం పేరు పెట్టడానికి వీలులేదని ఫిర్యాదు చేయడంతో వివాదం రెవిన్యూ దృష్టికి వెళ్లడం కారణంగా, అన్ని కుల పెద్దల సమక్షంలో చర్చించుకుని ఒక నిర్ణయం తీసుకోవాలని రెవిన్యూ శాఖ తెలిపినట్లు తెలిపారు. ఆర్య వైశ్య కుల పెద్ద అయిన సింహాద్రి జనార్ధన్ తో చర్చించామని ఈలోపే మా కమిటీకి తెలియపరచకుండా కంకిపాటి ఏసి ఫంక్షన్ హాల్ పేరు మీద తెల్ల రంగు వేసిన కారణంగా ఎమ్మార్వో కి ఫిర్యాదు చేశామని తెలిపారు. సింహాద్రి జనార్ధన్ తో చర్చలు జరుపుకునే లోపే కొన్ని దుష్టశక్తులు మమ్మల్ని బ్లాక్మెయిల్ చేస్తున్నాయని 50 వేల రూపాయలు ఇస్తే సమస్యను పరిష్కరిస్తామని, లేదంటే మీ మీద ప్రళయం సృష్టిస్తానని బెదిరించారని అన్నారు. కంకిపాటి బాబురావు మాట్లాడుతూ సత్రానికి కుటుంబానికి సంబంధం లేకపోయినా ఆర్యవైశ్య సంఘం గ్రూపులో నా కుటుంబ సభ్యులను కించపరిచేలా అప్పన రాజా అవమానకరంగా మెసేజ్లు పెడుతూ నన్ను నా కుటుంబాన్ని తీవ్ర మనస్థాపానికి గురి చేశాడన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలకు వెళతామని కంకిపాటి బాబూరావు తెలిపారు. అంతేకాకుండా కళ్యాణ మండపానికి పేరు మార్చడానికి నేను ఒప్పుకున్న ఒప్పుకోలేనట్లు నాపై దుష్ప్రచారం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ పెద్ద జనార్ధన్ తో చర్చలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చేలోపే అప్పన రాజా అనే వ్యక్తి ఆర్యవైశ్య సభ్యులను తప్పుదోవ పట్టిస్తున్నాడని గోకవరపు బాబులు, కంకిపాటి బాబురావు ఆగ్రహం వ్యక్తం చేశారు

# ఉదయగిరిలో ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్ జన్మదిన వేడుకలు.



చెంచల్ బాబు యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..
"చెంచల్ బాబు యాదవ్ గారు ప్రజాసేవలో ఆదర్శప్రాయుడు" అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రశంసలు..
రాజకీయరంగంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష..







**ఉదయగిరి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల కేంద్రంలో మాజీ జడ్పీ చైర్మన్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌరవనీయులు శ్రీ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్ గారి జన్మదిన వేడుకలు అభిమానుల నడుమ ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు, చెంచల్ బాబు యాదవ్ గారికి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ గారు మాట్లాడుతూ ూ చెంచల్ బాబు యాదవ్ గారు రాజకీయరంగంలో విశేష సేవలందించిన నాయకుడని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజా సేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, యువ నాయకులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. అలాగే చెంచల్ బాబు యాదవ్ గారు భవిష్యత్తులో రాజకీయరంగంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి పూలమాలలతో సన్మానించడం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# టెట్ పరీక్ష ఫీజును పునః పరిశీలించాలి

– ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఈరోజు స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రం నందు టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గింపును పున పరిశీలన చేయాలనే ఉద్దేశంతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహా మినాహాయింపు ఇవ్వాలని కోరడం జరిగింది. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ టి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు మరియు ప్రైవేటు ఉపాధ్యాయులకు ఈ ఫీజు భారమవుతుందని , ఈ ఫీజు విషయాన్ని పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పి. టి. ఎల్. యు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు 1000 రూపాయలు టెట్ ఫీజు చాలా భారంగా ఉందని, కచ్చితంగా తగ్గించి అందరికీ ఒకే రకంగా 500 రూపాయలు ఫీజుగా ప్రభుత్వం ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు హిందీ ఉపాధ్యాయులు షేక్షావలి బయాలజీ ఉపాధ్యాయులు కే. రామకృష్ణ తెలుగు అధ్యాపకులు డాక్టర్ పి. దస్తగిరి, బాల ఓబులేసు, కేశవ, గాలి నరసింహారెడ్డి, కెపి. ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.




## డివైడర్ను ఢీకొన్న కారు - ఒకరు మృతి మరొకరికి గాయాలు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామం సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కడప నుంచి ఇద్దరు వ్యక్తులు కర్నూలుకు కారులో వెళ్తుండగా కారు డివైడర్ను ఢీకొనడం జరిగింది . కారులో ప్రయాణిస్తున్న రమణారెడ్డి మృతి చెందగా ఇంకొక వ్యక్తి వినయ్కి గాయాలయ్యాయి. వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి రూరల్ ఎస్సై వరప్రసాద్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది.

## రోడ్డుకు గుంత, ప్రయాణానికి చింత



**అక్టోబర్ 31 కమాల్ బాష ప్రజా జ్యోతి న్యూస్ దువ్వూరు మండలం** దువ్వూరు మండల కేంద్రం,చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి నిత్యం ఎంతో మంది తమ పనులు నిమిత్తం కొరకు దువ్వూరు టు ప్రొద్దుటూరు కు ప్రయాణిస్తు ఉంటారు.. ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో చెన్నమ రాజు పల్లె గ్రామ సమీపంలో రోడ్డు పై చాలా గుంతలు పడ్డాయి. దువ్వూరు టు ప్రొద్దుటూరు మార్గంలో రహదారి సూచిక బోర్డ్స్ లేకపోవడం. మండల కేంద్రంలోని మైదుకూరు రోడ్డు లో గుంతలు పడడంతో,రహదారి చాలా అధ్వానంగా తయారైందన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రహదారుల, భవనాల శాఖ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు, రహదారి సూచికలు ఏర్పాటు చేయాలనీ వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేట్ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముమ్మరంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ

– మైదుకూరు మాజీ ఎమ్మెల్యే



**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ూ అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన, ఈ రోజు మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో 8 వ వార్డ్ లోని సాయినాథపురం లోని ఎల్లమ్మ గుడి దగ్గర జరిగిన రచ్చబండ–కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి. కార్యక్రమంలో మైదుకూరు పట్టణ కన్వీనర్ లింగన్న,వైస్ చైర్మన్ షరీఫ్ ,నాయకులు ములే భరత్ రెడ్డి,కో–ఆప్షన్ మెంబెర్ ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, లక్ష్మమయ్య ,శెట్టివారిపల్లె అమర్ రెడ్డి,భూమిరెడ్డి సుబ్బారాయుడు, షరీఫ్,మహిళా నాయకురాలు కిరణ్మయి, పట్టణ వై.యస్.సి. పి. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య సారథి "సర్దార్ పటేల్"

సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళులర్పిస్తున్న దృశ్యం.....




**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 31( ప్రజా జ్యోతి )** స్వేచ్ఛ, సమగ్రత, సమత, ఐక్యతతో సుదృఢ భారతదేశాన్ని నిర్మించిన సమైక్య సారధి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రధానోపాధ్యాయురాలు పి. వేదవతి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో భారతదేశ మొట్టమొదటి హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 565 సంస్థానాలను ఏకబిగిన విలీనం చేసి ఉక్కు మనిషిగా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా, దండి ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర పోషించడమే కాకుండా ప్రాథమిక హక్కుల కమిటీ చైర్మన్గా వ్యవహరించి నవభారతవారధిగా నిలిచారన్నారు. ఆయన సేవలను గుర్తించి పటేల్ జయంతిని ప్రభుత్వం ప్రతి యేడు జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పటేల్ పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు అరుణ కుమారి, బ్రహ్మారెడ్డి, రసూల్, గంగాధర్, అహ్మదున్నిసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడప కమిషనర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, సి.పి. బ్రౌన్ లైబ్రరీ పర్యటన...



**కడప అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)** కడప నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి గురువారం నగర పర్యటనలో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మరియు సి.పి. బ్రౌన్ లైబ్రరీలను సందర్శించారు. ఈ సందర్భంగా, మాజీ భారత ఉపరాష్ట్రపతి గౌరవనీయులు ఎం. వెంకయ్య నాయుడు కడపకు రానున్న నేపథ్యంలో, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్కు కమిషనర్ గారు ప్రత్యేక సూచనలు చేశారు. తరువాత సి.పి. బ్రౌన్ లైబ్రరీకి వెళ్తూ మార్గమధ్యంలోని రహదారులపై గుంతలు లేకుండా మరమ్మత్తు పనులు చేపట్టాలని, అలాగే పిచ్చి మొక్కలను తొలగించే చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని లతో పాటు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు.

# ఉక్కు మనిషి జీవితం యువతకు ఆదర్శం



**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఉక్కు మనిషి జీవితం విద్యార్థులకు ఆదర్శమని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జయ చంద్రారెడ్డి, డీన్ రమణయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్, భాయ్ లడ్బా, ఝువేర్భాయ్ దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్ లోని నాడియార్‌లో జన్మించారని, ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారని వివరించారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుందన్నారు. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడన్నారు. బార్డోలిలో జరిగిన చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడని, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడని గుర్తు చేశారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించాడంతో పాటు భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడని, రాజ్యాంగ రచనలో అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించాడని వివరించారు. స్వాతంత్ర్యానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, భారత ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించాడంతో పాటు దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడని తెలిపారు. నెహ్రూ మంత్రి మండలిలో ఉన్నా అనేక విషయాలలో నెహ్రూతో విభేదించారన్నారు. నెహ్రూ శాంతికాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలుడైనాడని గుర్తు చేశారు. కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబరు 15న మరణించాడని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ముందు చూపుతోనే తుఫాన్ ప్రభావం అరికట్టడం జరిగింది.....




**చాగలమర్రి , అక్టోబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్ )** రాష్ట్రంలో గత మూడు రోజుల కిందట వచ్చిన మొంథా తఫాన్ నష్ట తీవ్రతను సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల మీద ఉన్న బాధ్యతతో ఆయనతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి నారా లోకేష్ , మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వ యంత్రాంగం, మండల, గ్రామ స్థాయి నాయకులను అప్రమత్తం చేసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలబడేలా చర్యలు తీసుకోవడం చాలా గొప్ప విషయం. అలాగే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియోజకవర్గంలో మొక్కజొన్న రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లి ఆయన నుండి హామీ తీసుకోవడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో యువ నాయకుడు జగత్ విద్యాత్ రెడ్డి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నియోజకవర్గస్థాయిలో అధికారులను, నాయకులను అప్రమత్తం చేసి ప్రజలకు అండగా నిలవడం హర్షించదగ్గ విషయం అని నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, టైలర్ బాషా, సయ్యద్ బషీర్, బాల దస్తగిరి, పీరయ్య, కశినేని ఓబులేసు వెంకటయ్య, కింగ్ హుస్సేన్, సుద్దపల్లె వలి, దస్తగిరి, మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే డా: దాసరి సుధ





**గోపవరం అక్టోబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు గోపవరం మండలం కాలువపల్లి గ్రామంలో ప్రైవేట్ కాలేజ్ లకు వ్యతిరేకంగా వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం ప్రజల సమక్షంలో నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గారు మంచి ఉద్దేశం తో పేదలకు నాణ్యమైన వైద్యం,కార్పొరేట్ తరహా లో అందించాలని ఉద్దేశం మరియు మన పిల్లలు వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లకుండా ఇక్కడే వైద్య విద్య అభ్యసించే విధంగా మెడికల్ సీట్లు పెంచి .ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది అని తెలిపారు 17 మెడికల్ కాలేజీలు లకు శ్రీకారం చుట్టి చరిత్ర లో ఎవరూ చేయని విధంగా ఒక గొప్ప ఆలోచన చేయడం జరిగింది అని తెలిపారు ఈ కూటమి ప్రభుత్వంప్రైవేటీకరణ చేయడం చాలా దారుణం అని కావున వైయస్సార్సీపి పార్టీ తరుపున,ప్రజల పక్షాన పోరాడతాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో గోపవరం మండల అధ్యక్షుడు రవి చంద్ర రెడ్డి,బద్వేల్ మండల అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి,యం.పి.పి శ్రీ రామ సుబ్బా రెడ్డి,యస్.సి సెల్ అధ్యక్షుడు పుల్లయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు

# వికలాంగులకు ఇంటి పట్టాలు ఇచ్చి కాలనీ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్





**గోపవరం అక్టోబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వికలాంగులకు నివాస స్థలాలు ఏర్పాటు చేసి వారందరికి కలిపి ఒక కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వికలాంగుల రాష్ట్ర సమితి అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు కోరారు. బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో వికలాంగుల పోరాట సమితి సమావేశం లో భాగంగా బైక్ నిరసన ర్యాలీ నిర్వహించి నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్ మాట్లాడుతూ..గతంలో అనేకసార్లు ఇంటి పట్టాలకు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఇంతవరకు పరిష్కరించలేదని అన్నారు . ఎన్టీఆర్ గృహ పథకాల కింద వికలాంగులను చేర్చి వారికి సొంత ఇండ్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలలో గతంలో వేసిన గుడిసెలను సైతం కాల్చి వేసి అక్కడ నుండి వికలాంగులను తరిమికొట్టి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తామని అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు ఇస్తామని రెవిన్యూ అధికారులు చెప్పారు కానీ ఇంతవరకు పరిష్కరించలేదు అన్నారు. రెవెన్యూ ఆఫీసర్లకి సంబంధిత ఆర్డిఓ గారికి సమస్యను విన్నవించాం వినతి పత్రాలు ఇచ్చాం కానీ ఇంతవరకు పరిష్కారం చూపించటం లేదు కనుక ప్రభుత్వం త్వరగా మా వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఒక వికలాంగుల కాలనీని అనుకూలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాని కోరారు .ప్రభుత్వం తొందరగా నిర్ణయం తీసుకోవాలని లేదంటే వికలాంగుల ఐక్య ఉద్యమం తో పోరాడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో వికలాంగుల పోరాట సమితి పట్టణ కమిటీ కార్యదర్శి ముత్యాల రమణయ్య ఉపాధ్యక్షులు ఖాదర్ భాషా మరియు సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, సహాయ కార్యదర్శి ప్రసన్నకుమార్ మరియు సభ్యులు కేశవయ్య ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలుగా పార్లపల్లి లక్ష్మీ ప్రసన్న

**శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు అక్కల రెడ్డి నారాయణరెడ్డి,అక్కల రెడ్డి భాస్కర్ రెడ్డి**



**అనంతసాగరం అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)** వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్ మొహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు పార్లమెంట్ మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో మండల కన్వీనర్ బిజివేముల పిచ్చి రెడ్డి ప్రోత్సహంతో అనంతసాగరం మండల వైసీపీ మహిళా మండలి అధ్యక్షురాలుగా పార్లపల్లి లక్ష్మీప్రసన్న నియమించడం జరిగింది. ఈ శుభసందర్భంగా ఆమెకు వైసీపీ సీనియర్ నాయకులు అక్కలరెడ్డి నారాయణ రెడ్డిఅక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి అభినందనలు తెలిజేయడం జరిగింది.ఈ సందర్బంగా వారిరువూరు మాట్లాడుతూ శంకర్ నగరం గ్రామానికి చెందిన పార్లపల్లి లక్ష్మీ ప్రసన్న వైసీపీ పార్టీని నమ్ముకొని మొదటినుండి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రతినిత్యం పార్టీ జండాను మోసే కార్యకర్తలలో ఒకరని కార్యకర్తలను గుర్తించడంలో పైస్థాయి లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గం స్థాయిలో మేకపాటి కుటుంభం మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకుందని కార్యకర్తల మనుగడను పెంపొందించే దిశగా నాయకుల పాలన వర్ణనాతీతం అని ఆయన కొనియాడారు.అదేవిదంగా మండల వ్యాప్తంగా పలు విభాగలలో ఎన్నికకాబడిన అందరికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు అని అక్కలరెడ్డి నారాయణ రెడ్డి,అక్కల రెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు.

## మహాత్మ ఆటో యూనియన్ సభ్యుడు షాషావలి మృతి సంతాపం తెలిపిన యూనియన్ సభ్యులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలోని మహాత్మ ఆటో యూనియన్ సభ్యుడు షాషావలి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో యూనియన్ సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఆటో స్టాండ్ వద్ద చెప్పండి సార్ జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు షాషావలి సేవలను స్మరించుకున్నారు. యూనియన్‌లో సత్సహచరుడిగా అందరితో మమకారంగా కలిసిమెలిసి ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆత్మీయ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వలి, నాగరాజు, శివ, శీన, రామంజి, భాస్కర్, అన్వర్, సుంకప్ప, పుల్లయ్య, ఓబులేసు, పండు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం తో సమానం..

**టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రావు ...**



**ఉదయగిరి అక్టోబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్)** రక్తదానం ప్రాణదానంతో సమానమని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు అన్నారు. ఉదయగిరి సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ వెంకట్రావు ఆధ్వర్యంలో జాతీయ పోలీస్ సంస్మరణ దినోత్సవం, జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి వరికుంటపాడు మండలం నుండి టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు నేతృత్వంలో యువత భారీగా తరలివచ్చారు. వారందరూ స్వచ్ఛందంగా రక్తదానాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్తదానం చేయటం వల్ల ప్రమాదంలో ఉన్నటువంటి వ్యక్తులను రక్షించేందుకు రక్తం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువతను అభినందించారు. వారందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా, జనసేన అధ్యక్షులు రసూల్, ఆరికొండ వెంకటరత్నం,పిడుగు బాలచంద్ర,యువత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నబోయిన చంచల బాబు యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన ....!

**వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి..**



**ఉదయగిరి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్)** సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ గారికి ఉదయగిరిలోని చంచల బాబు గెస్ట్ హౌస్ నందు శుక్రవారం వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, వింజమూరు టిడిపి నాయకులు కలసి చంచల బాబు యాదవ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు అలంకరించాలని, నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏగినేని శ్రీనివాసులు నాయుడు, యూనిట్ ఇంచార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, గువ్వల రవీంద్రారెడ్డి, పల్లాపుఅంకయ్య, పెంచల రావు, గాలిశేషయ్య, బి మదన్ తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవు ఎస్సై తిమ్మారెడ్డి



**నందవరం అక్టోబర్ 31(ప్రజా జ్యోతి ):** జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు మండలంలో ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని ఎస్సై తిమ్మారెడ్డి అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం కానీ, ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం వంటివి చట్టరీత్యా నేరమని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రజలకు సూచించారు.

# రాష్ట్ర బాలల శాసనసభ కు దైవందిన్నె విద్యార్థి ఎంపిక.

## విద్యార్థి నవనీత్ కుమార్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం



**ఏమ్మిగనూరు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి ):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే బాలల శాసనసభ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దైవందిన్నె విద్యార్థి నవనీత్ కుమార్ ఎంపిక అయ్యాడు. గతంలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో జరిగిన పోటీలో పాల్గొని విజేతగా నిలిచి, నిన్నటి రోజు అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీలో వ్యాసరచన, వక్తృత్వ , క్విజ్ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడు. నవంబర్ 24వ తేదీ నుండి 26 వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని అమరావతి లో జరిగే బాలల శాసనసభ కు హాజరై మాట్లాడతారు. బాలల శాసనసభ కు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి నియోజకవర్గానికి 175 మంది విద్యార్థి - ఎమ్మెల్యేలు (స్టూడెంట్ ఎమ్మెల్యేలు ) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందులో పాల్గొనేందుకు తమ పాఠశాల విద్యార్థి నవనీత్ కుమార్ ఎంపిక కావడం గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థి నవనీత్ కుమార్, అతని తల్లి కి అభినందనలు తెలియజేశారు. విద్యార్థి కి తర్ఫీదు ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అబ్దుల్ రహీం , చిట్టి , మైబూన్ , మాదన్న లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ తో పాటు ఉపాధ్యాయులు దాదాభాష, సంపత్ కుమార్, అల్లయ్య గౌడ్ , సుంకన్న , యోగలింగమూర్తి , వీరేష్, హేమంత్ కుమార్ , విజయకుమార్, జఫరున్నీసా, పద్మ, నాగవేణమ్మ, ఇందిర, సుధా మాధవి తదితరులు అభినందించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి.మాదన్న విద్యార్థులను అభినందిస్తూ భారత రాజ్యాంగం సంక్షిప్త పుస్తకం బహుకరించారు.

# 87వ విశ్వశాంతి మహాయాగన్ని జయప్రదం చేయాలి

## :శ్రీ స్వరూపానంద స్వామి



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** ఊరంతా పందిరి వేసే శుభకార్యం చేయనున్నారు.ఇందులో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలని గ్రౌండ్లో స్వరూపానంద స్వామిజీ పర్య వేక్షణలో మహాయాగం ఏర్పాట్లు వేగవంతంగా సాగు తున్నాయి. అక్టోబర్ 31 నుండి నవంబర్ 14 వ తేదీ వరకు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగే మహా యాగం పనులు తుది దశ కు చేరుకున్నాయి. వీవర్స్ కాలని గ్రౌండ్ మొత్తం హోమం కోసం సినిమా స్థాయిలో కట్టెలు, తాటి ఆకులు, తడికెలు, బొంగులు, రేకులు తో సెట్టింగ్ ఏర్పాటు చేశారు. గౌండ్ మొత్తం పందిళ్ళ తో భక్తులను ఆకర్షిస్తున్నాయి. ప్రధాన మండ పాలు తో పాటు విఐపి ల కోసం ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు. పట్టణమంతా మైక్ లు ద్వారా ప్రజలు వినేవిధంగా ఏర్పాట్లు చేశారు. అలాగే మహా యాగం ను విజయవంతం చేయాలని ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రధాన రహదారులు తో పాటు ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, కోడుమూరు, కర్నూలు ప్రాంతాలలోని గ్రామాలు వార్డులలో ప్రచారాన్ని చేపట్టారు. గోనెగండ్ల రోడ్డు నుండి ఎద్దుల మార్కెట్,శివ సర్కిల్, లక్ష్మణ్ టాకీస్ ప్రాంతం, ఆదోని రోడ్డు, మంత్రాలయం రోడ్డు, స్టేట్ బ్యాంక్, సోమప్ప సర్కిల్, శ్రీనివాస సర్కిల్, సోగనూరు రోడ్డు, వ్యవసాయ మార్కెట్ ప్రాంతాల లో ప్రత్యేకంగా విద్యుత్ దీపాల కోసం అలంకరణ చేశారు. 15 రోజులు పాటు జరిగే మహాయాగం కు దాదాపు 2.50 నుండి 3 లక్షల మంది ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని మహాయాగం నిర్వాహకులు స్వరూపానంద స్వామి అంచనా వేశారు. ప్రపంచ శాంతి కోసం జరిగే మహాయాగం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్వరూపానంద స్వామి కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కూన చొరవతో పీఫోర్ కార్యక్రమానికి మొదటి స్పందన

- తన వంతు సహాయంగా ముందుకొచ్చిన ఎన్.ఆర్. ఐ తమ్మినైన అప్పలనాయుడు
- తాడివలస లో ఉన్న తన నివాస గృహాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం , బాలుర వసతి గృహం కొరకు అందజేత
- హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపిన స్థానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ,గ్రామస్తులు





**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి. ఫోర్ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి. యూ.సి చైర్మన్ కూన రవికుమార్ చొరవ తో పొందూరు మండలం తాడివలస గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐ తమ్మినైన అప్పలనాయుడు ద్వారా మొదటి స్పందన లభించింది. అప్పలనాయుడు వృత్తి రిత్యా అమెరికాలో ఎన్నారై ఉంటూ,స్థిర నివాసం విశాఖపట్నం లో ఉంటున్నారు.స్థానిక శాసస సభ్యులు కూన రవికుమార్ ప్రోత్సాహంతో తన స్వగ్రామం అయిన తాడివలస గ్రామంలో ఉన్న తన నివాస గృహం నందలి ఒక పార్టు 1.1/2 సెంటు విస్తీర్ణం లో నిర్మించి ఉన్న పెంకుటిల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయుటకు పంచాయతీ కార్యదర్శి స్థానీయుల పేరున దానపట్టా క్రింద రిజిస్ట్రేషన్ చేసి ఆ డాక్యుమెంట్ ను పంచాయతీ కార్యదర్శి గురుగుబెల్లి రామరాజీవ్ కు అందించారు. రెండవ పార్టుగా ఉన్న డబుల్ ఫ్లోర్ డాబా గృహం ,గృహమునకు అనుకుని ఉన్న మొత్తం రెండు 5.1/2 సెంట్లు ఉన్న విస్తీర్ణం జిల్లా వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహమునకు,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి బి.అనురాధ వారి పేరున రిజిస్ట్రేషన్ చేయించి వారికి ఆ డాక్యుమెంట్ ను అందజేశారు.అప్పలనాయుడు కుటుంబం ఇదివరలో గ్రామానికి అవసరమైన కొన్ని పనులు చేసి తమ దాతృత్వాన్ని చాటుతున్నారు.ముఖ్యంగా జిల్లా ఉన్నత పాఠశాల తాడివలస పేరున 10 లక్షలు ఫిక్షిడ్ డిపాజిట్ చేయడం,అదే పాఠశాలలో పిల్లలు భోజనం చేసేందుకు వీలుగా సుమారు 4 లక్షలు వ్యయం తో భోజనశాల ఏర్పాటు,గ్రామంలో ఉన్న రామమందిరం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయటం వంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందజేశారు. గ్రామంలో ఇటువంటి పనులు చేస్తూ గ్రామ అభివృద్ధికి , ప్రజల జీవన స్థితిగతులు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్న అప్పలనాయుడు ను గ్రామ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డి బి సి వెంకటరావు ,తేలుగు దేశం పార్టీ మండల అధ్యక్షలు చిగిలిపల్లి రామ్మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెపు రాము,తాడివలస గ్రామ బి.సి హాస్టల్ వార్డెన్ ఎత్తిరాజులు, జిల్లా బి. సి. సంక్షేమ శాఖ అధికారిని ఈ. అనురాధ, సహాయ బి. సి. సంక్షేమ శాఖ అధికారి (అదనపు బాధ్యతలు) కె.వెంకట రావు, జిల్లా బి. సి. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం సెక్రటరీ బి. వైకుంఠం , కింతలి, తాడివలస వసతి గృహ సంక్షేమ అధికారులు బి. దాసు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



**రుద్రవరం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** రైతులకు గిట్టుబాటు కల్పించాలి. దళారుల నుండి రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి. మొక్కజొన్న గింజలను పరిశీలిస్తున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న. మొక్కజొన్న పంటలను సాగు చేసి పంట రైతుకు చేతికందే సమయానికి తుఫాను ప్రభావంతో గింజలు తడిసి తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామ పరిసరాలలో రైతులు పండించిన మొక్కజొన్న పంటను , రోడ్ల వెంట ఆరబెట్టిన గింజలను ఆయన పరిశీలించారు. సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి బాల నరసింహుడు తో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటా 2 వేల 4 వందల తో రైతులు పండించిన మొక్కజొన్న ను ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. మొక్కజొన్న పంట సాగుచేసిన ప్రతి రైతు పంట చేతికందే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతో ఒకవైపు నష్టాల ఊబిలో పడుతుంటే ఇదే అదునుగా భావించిన దళారులు రైతులకు మాయమాటలు చెప్పి రైతు ఇంకా నష్టాల ఊబిలో పడేటట్లు చేయడం ఎంతో దారుణం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళారుల మధ్య నుండి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాములేటి, గ్రామ రైతులు రామకృష్ణ, కాశన్న, శరభారెడ్డి, నరసింహ, కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రామారావు, కృష్ణవేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హంపయ్య కాలనీలో అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రారంభోత్సవం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, స్వామినే ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ని హంపయ్య కాలనీ లో నూతన అభయఆంజనేయ స్వామి దేవస్థానం ప్రారంభోత్సవంలో భాగంగా విగ్రహ,కళాశ,ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమనికీ అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ,గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుంతకల్లు మండలం టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు మరియు టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు. హంపయ్య కాలనీలో కొత్తగా ఏర్పడిన ఏరియా లో ఎంతో దీక్ష పట్టుదల వ్యయాప్రాయసలతో గుడి నిర్మాణం జరిపిన స్థానికుల ను వారు అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ వారికి సన్మానలు చేసి ఆలయం ఇంకా అభివృద్ధి చైయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బంటనహల్ శ్రీనివాసులు,చికెన్ జగన్,ఓ. చంద్రయ్య, లక్ష్మీదేవి,ఆలయ కమిటీ సభ్యులు,స్థానికులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ 25వ వార్షికోత్సవం





**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గేదెలనువానిపేట వద్ద వెలసి ఉన్న శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆలయం 25 వ పూర్తి చేసుకున్న వార్షికోత్సవ సందర్భంగా వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివ స్వామి మాల ధారణ గురు స్వామి బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాసం పర్వదిన సందర్భంగా ప్రతిరోజు కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు శ్రీకాకుళం వాస్తవ్యులు ధర్మపురి గౌరీ శంకర్ శాస్త్రి వారిచే కార్తీక మాస స్నానం మరియు దీపారాధన , ఉపవాస మహిమలు ప్రవచనం చెప్పటం జరిగినది. అనంతరం ఆమదాలవలస బి ఆర్ నగర్ కాలనీ వాస్తవ్యులు అజ్జాన కృష్ణారావు అలివేలు దంపతులు కార్తీకమాస ఆకాశదీపం వెలిగించారు. అనంతరం శివమాలాధారణ స్వాములను అల్పాహారం ఏర్పాటు చేశారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ: ఇన్చార్జి రితేష్ రెడ్డి దంపతులు.



**గోపవరం అక్టోబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారి పల్లిలో వెలసియున్న రూపారాంపేట శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించారు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆయన సతీమణి లీలా కైవల్యా రెడ్డి తో కలిసి సందర్శించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి , రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కే రంతు , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి , ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సహాయం అందజేత





**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని ఓబులపల్లి గ్రామానికి చెందిన ఎం బాల సుబ్బరాయుడు బండలు కటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ కాలిపై పడి నరాలు కట్టవడం జరిగింది విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు బిల్డర్ హుస్సేన్ వలి, ఉపాధ్యక్షులు వై కంబగిరి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆ కుటుంబానికి 15000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అలాగే పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన భూషణ్ భాష ప్రమాదంలో మరణించడం వారి కుటుంబ సభ్యులకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి కష్టమొచ్చిన భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో తమ వంతు సహాయ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి జి ,చంద్రశేఖర్



**బద్వేల్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గుండం రాజు పల్లెలో పంటలు నష్టపోయిన రైతులను జిల్లా సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ మరో నాలుగు రోజుల్లో కోత కోసేందుకు సిద్ధమైన వరి పంట తుఫాన్ ప్రభావంతో పూర్తిగా నీట మునిగిందని, పంటను నష్టపోయిన కుప్పాల సుబ్బరాయుడు, కుప్పాల వెంకటరమణ , గురి నాగయ్య, గురి నాగసుబ్బమ్మ, గురి ఆదిలక్ష్మి, గానుగపెంట రామలక్ష్మమ్మ, మోడం రామయ్య అనే రైతులను అడిగి వారి పొలాలలో కోతకు వచ్చిన వరిని నిండా మునిగిన పంటను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతుల పంటలను ఆర్డిఓ పరిశీలించాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు 35 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బద్వేల్ నియోజకవర్గం లో వేల ఎకరాల్లో పంట నీట మునిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా పంట నష్టం వివరాలు వెంటనే సేకరించాలని సూచించారు. ఉచిత పంట బీమా ఎత్తివేత వలన 60 లక్షల మంది రైతులు నష్టపోయారని విమర్శించారు. రైతులను వెంటనే ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ తరపున రైతుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్వేష్ , జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి , చాంద్ బాషా , సిపిఎం నాయకులు చిన్ని , వెంకటేష్ ,జకరయ్య ,రఘు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

దేశాభివృద్ధికి ప్రతి విద్యార్థి తోడ్పడాలి: ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య




**గుంతకల్లు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ( అటానమస్) "విజిలెన్స్ అవేర్నెస్ 2025" వారోత్సవా లలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాలలో ఐ క్యు ఏసి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దేశమంతా విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకు జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా అనంతపురం యాంటీ కరప్షన్ బ్యూరో ఇన్స్పెక్టర్స్ అయిన టి.మోహన్ ప్రసాద్, ఇన్స్పెక్టర్ జయమ్మ హాజర య్యారు.కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మయ్య మాట్లాడుతూ సమాజంలో పెచ్చు మీరి పోతున్న అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు నిజాయితీ, పారదర్శకత కలిగిన అవినీతి రహిత సమాజ స్థాపనకై చిత్తశుద్ధి కలిగి ఉండాలని, మంచి నడవడి కలిగి దేశాభి వృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నా రు.ఏసీబీ ఇన్స్పెక్టర్ టి. మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం విజిలెన్స్ అవేర్నెస్ వీక్ థీమ్" ' అంటే అవినీతికి నో చెప్పి, దేశానికి అంకితం కావడం అని,సమాజంలో అవినీతి చిన్న లంచం నుంచి పెద్ద కుంభకోణాల వరకు ఉందని,దీనివల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వ పథకాలు సరిగా అమలు కావడం లేదని,దేశం అభివృద్ధి కుంటుపడుతుందని,లంచా లు ఇచ్చి ఉద్యోగం సంపాదిం చుకుంటే మళ్లీ ఆ డబ్బు వసూ లు చేసుకోవడానికి లంచగొండి అధికారులుగా మారుతున్నా రని, కావున ఏ ప్రభుత్వ అధికారులకు కూడా లంచాలు ఇవ్వవద్దని,ఎవరైనా అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కంప్లైంట్ చేయాలని సూచించారు.అనంతరం ఏసీబీ ఇన్స్పెక్టర్ టి.జయమ్మ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ సంస్థల్లోనూ లంచాలు ఇవ్వవద్దని,లంచగొండిలు అక్రమంగా సంపాదించిన సంపద అంతా వేరే దేశాలకు తరలిపోతున్నదని,మన దేశ అభివృద్ధికి ఉపయోగపడడం లేదని, కావున విద్యార్థి దశలో సరైన విలువలు కలిగి దేశా భ్యున్నతికి తోడ్పడాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు అధ్యాపకులతో అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించా రు.ఈ వారోత్సవాలలో భాగంగా కళాశాలలో వ్యాసరచన పోటీలు,పోస్టర్ తయారీ,మారథాన్ లాంటి పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేత బహుమతులు అందజేయించారు.అనంతరం అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ బి.జమీలా బిబి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.నారాయణ, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, పొలిటికల్ సైన్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎస్. దేవి చైతన్య,తదితర అధ్యాపకు లు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ కాలచక్ర 87వ విశ్వశాంతి మహాయాగం ప్రారంభం

ఎమ్మెల్యే బీవీ కుటుంబ సమేతంగా గణపతి పూజా కార్యక్రమం

ఎమ్మిగనూరు గడ్డలో బహత్కరమైన కార్యక్రమం నిర్వహించినందుకు మా అదృష్టం :ఎమ్మెల్యే బీవీ.



**ఎమ్మిగనూరుఅక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** ఆధ్యాత్మిక మహా క్రతువు 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం వైడబ్ల్యూసీఎస్ మైదానంలో శ్రీకృష్ణ పిఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో మొదలైంది. తొలి రోజు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సతీసమేతంగా హాజరై యాగంలో పాలుపంచుకున్నారు. శ్రీకృష్ణ కాలచక్రం, అతిరుద్రం, ఆయుధ చండీయాగం, శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతిరుద్ర హోమయాగం చేసే అదృష్టం కలిగించినందుకు భగవంతునికి స్వామివారికి ప్రజలకు శుభకాంక్షలు తెలియజేస్తున్నాను. శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 15 రోజుల వరకు జరిగే గొప్ప యాగం నిరుగ్నంగా జరుపుకుంటూ లోక కళ్యాణం కోసం చేసే గొప్ప కార్యక్రమాన్ని అందరూ భాగస్వాములై మన ప్రాంతంలో మన దేశంలో మంచి జరగాలని యాగానికి అందరూ సహకరించాలని దీనికి తగినట్లు ఏర్పాట్లు మా వంతు సహాయ సహకారాలు అలాగే భక్తులు కూడా తోచినందుకు అందించాలని తెలియజేస్తున్నాను.

## పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడంలో అధికారుల నిర్లక్ష్యం

**అడుగడుగున వివక్షతకు గురవుతున్న సామాజిక కార్యకర్త ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్ రెవిన్యూ డివిజనల్ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం నిరంతరం పాటు పడే వ్యక్తి అవమాన పడుతున్నాడు**



**గుంతకల్లు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** మండలంలో ఎస్సీ ఎస్టీలపై అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ మేనిఫరింగ్ కమిటీ మెంబర్ హరిప్రసాద్ అన్నారు.పౌర హక్కుల దినోత్సవం ప్రతి నెల ఆఖరి తేదీన ఏదో గ్రామంలో జరగవలసినటు వంటి పౌర హక్కుల దినోత్సవంను అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారునీ అన్నారు. ఎస్సీ ఎస్టీలపై అధికారులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనిఎ ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. పౌర హక్కుల దినోత్సవం అక్టోబర్ 31 శు క్రవారం జరగాల్సి ఉందని కానీ ఏ ఒక్క అధికారు లు కూడా గుర్తు లేదని అన్నా రు.దీన్నిబట్టి చూస్తే మండలం లో అధికారులకు ఎస్సీ ఎస్టీలపై ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎమ్మార్వో ఆఫీస్ పోలీస్, ఎలక్ట్రికల్ దేవాదాయ, జల వనరులు, వైద్య,విద్య మరియు ఇతర శాఖలు అధికారులు హాజరుకా కుండా అట్టడుగు వర్గాలకు ముఖ్యం గా ఎస్సీ ఎస్టీ సోదరి, సోదరు లకు న్యాయం చేసే విధంగా లేవని ఆ వైఫ్ అధికారులు ఆలోచించడం లేదని విలేకరు లతో సమక్షంలో హరిప్రసాద్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన స్వాగత కార్యక్రమం






**ఆళ్లగడ్డ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం( ఏపీ యుఎస్ )ఆళ్లగడ్డ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన స్వాగత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దఈ కార్యక్రమంలో మొదట శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా నూతన డిఎస్సి లో ఎన్నికైనటువంటి 12 మంది ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రీ రామకృష్ణ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దాని చేపట్టిన మీరు విద్యార్థులకు ఎటువంటి సందేహాలు వచ్చినా తీర్చే విధంగా తయారు కావాలని తెలిపారు. సర్దార్ వల్లభ్ పటేల్ లాంటి దేశభక్తి కల్గిన విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు.గౌరవాధ్యక్షులు శ్రీ సుధాకర్ గారు మాట్లాడుతూ ఏ పి యు ఎస్ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూనే విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే ఉపాధ్యాయ బృందాన్ని తయారుచేయాలి అని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ. సంజీవ రాయుడు, మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని తెలిపారు. శ్రీ శ్రీపతి, జిల్లా ఆర్థిక కార్యదర్శి, బుచ్చి బాబు, తిమ్మారెడ్డి , భాస్కర్ రెడ్డి, హరినారాయణ,రామాంజనేయులు, మొదలగు వారు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అభయాంజఆంజనేయ స్వామి గుడి ప్రతిష్ట కార్యక్రమం

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**





**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఎచ్చర్ల నియోజకవర్గ రణస్థలం పంచాయతీలో చిన్న లంకపేట గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్ర ఆలయ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రతిష్ట కార్యక్రమం నిష్టలతో పూజా కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట బానోజి నాయుడు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ గారు హరి , ఆలయ కమిటీ సిబ్బంది ,గ్రామ పెద్దలు యువత యూత్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్ డి ఓ శివారెడ్డి.



**రుద్రవరం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం లోని ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని నంద్యాలడివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (మరియు డిస్టిక్ ఇన్చార్జి గ్రామ సచివాలయము వార్డు సచివాలయం ఆఫీసర్) శివారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం మేజర్ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు సేకరిస్తున్నచెత్త సేకరణ తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. ఆయన వెంట ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతగిరి ఎస్సై శ్రీనివాస ఆధ్వర్యంలో అనంతగిరి పోలీసు బృందం మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ.



**అనంతగిరి మండలం అక్టోబర్ 31. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.మండల కేంద్రమైన అనంతగిరిలో శుక్రవారం నాడు అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసు బృందం కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించి జోహార్ అమర్ రహే పోలీస్. జోహార్ అమర్ రహే పోలీస్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ రాజం నాయుడు. పోలీస్ కానిస్టేబుల్స్ గిరి.డంబు.రాజేంద్ర. కృష్ణమూర్తి. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు నాయుడు. స్థానిక నాయకులు శంకర్రావు.రంజిత్.సందీప్ గంగరాజు.గుండు రవీంద్ర. మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు. ప్రజలుపాల్గొన్నారు.

## బనవాసి టెక్స్టైల్ పార్క్ పనులు పరిశీలన:

జాయింట్ కలెక్టర్



**ఎమ్మిగనూరు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని జవహర్లాల్ నవోదయ స్కూల్ ఎదురుగా టెక్స్టైల్ పార్క్ పనులు జరుగుతున్నాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ నూర్-ఉల్-ఖామర్, కర్నూలు వారు ఎంఐజి లేఅవుట్ మరియు టెక్సటిల్ పార్క్ నకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ టెక్స్టైల్ పార్కు పనులు ఏ విధంగా జరుగుతున్నాయని పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ , ఆదోని తహశీల్దారు ఎమ్మిగనూరు ఎ. శేషఫణి, లేఅవుట్ కూడా అధికారులు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం కళాశాలలో 5ఆంధ్రా గర్ల్స్ ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్

**: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుక**



**బద్వేల్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్)** గత కొన్ని దశాబ్దాలుగా బద్వేల్,శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాల లో విద్యార్థులకు ఎన్. సి. సి. లో శిక్షణను ఇప్పిస్తున్నారని ఇందులో భాగం గా 5ఆంధ్రా గర్ల్స్ ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్ జరిగాయని కళాశాల పరిపాలన అధికారి వెంకట సాయి కృష్ణ తెలిపారు. అదేవిధంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నేడు 5ఆంధ్రా ఎన్. సి. సి. తిరుపతి బెటాలియన్ కల్నల్ అంజూ వాడ్వా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆయన గొప్పతనాన్ని విద్యార్థులతో పంచుకుంటారు. ఈ రోజే కళాశాలలో ఆర్మీ ఎన్రోల్మెంట్ జరగటం యాదృచికమని,కళాశాల నుంచి 43 మంది విద్యార్థినులు ఆర్మీ ఎన్రోల్మెంట్ కి సెలెక్ట్ అయ్యారని ఆయన తెలియజేశారు.ఈ ఎంపిక ప్రక్రియ లో 5ఆంధ్రా ఎన్. సి. సి. తిరుపతి బెటాలియన్ కల్నల్ అంజూ వాడ్వా, నాయబ్ సుబేధర్ నీరజ్ కుమార్ జిహో, హవాల్ధర్ యం. రమేష్, కళాశాల ఎన్. సి. సి. , సి.టి.ఓ తులసి,కళాశాల ఎన్. సి. సి. లెఫ్టినెంట్ బాల ఓబులేసు తదితరులు పాల్గొనారు.

# జోగి రమేష్ గౌడ కులానికి పట్టిన చీడపురుగు

మండల టిడిపి నేతల ధ్వజం!

**జి.కొండూరు:(అక్టోబర్ 31 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... కావాలనే జోగి రమేష్ నలుగురిని వెంట వేసుకొని గొయ్యి పడిందని, గొయ్యి రాజకీయాలు చేస్తున్నాడని,ఎద్దేవా చేశారు.గతంలో మంత్రిగా పనిచేసినప్పుడు జోగి రమేష్ కు గోతులు కనిపించలేదా? అని సూటిగా ప్రశ్నించారు. ముందు తాను కల్తీ మద్యం కేసు నుండి తనను తాను కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం మా ఎమ్మెల్యే వసంత జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు 80 శాతం రోడ్ల పనులు చేయించాడని, మిగిలిన పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు.వర్షా భావ పరిస్థితుల రీత్యా పనులు జాప్యం జరిగిన మాట కొంత వాస్తవమే అని ఆయన అన్నారు.జోగి రమేష్ అనే వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, గోతి రాజకీయాలు చేయడం సబబు కాదన్నారు.మా గౌడ కులానికి జోగి రమేష్ పట్టిన చీడ పురుగు అని వెంకటేశ్వరరావు తెలిపారు. మండలానికి ఒక ఎమ్మెల్యే ఉన్నాడని, జోగి రమేష్ మాట్లాడటం సబబు కాదని...నోరు అదుపులో పెట్టుకొని జోగి రమేష్ మాట్లాడాలన్నారు. మాకు ఒకే ఒక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అని...మీ పార్టీలో నియోజవర్గంలో మండలాలు వారిగా ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారో?మీకు తెలియదా?అని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగానే టిడిపి మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు(నాని) మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో... అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని నిధులు మంజూరు కావడంలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు తెలుగుదేశం పార్టీలోకి చేరి మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి...అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని లంక నాగేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. గతంలో వసంత హాయంలో నిర్మించిన రహదారిని జి.కొండూరు నుంచి ప్రస్తుతం 80 శాతం పనులు పూర్తి చేయించాడని...మిగిలిన 20 శాతం పనులు పైపులైను అడ్డుగా ఉండటం వలన ఆయా సంబంధిత అధికారులను సమన్వయ పరిచి మిగిలిన 20 శాతం రోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేస్తారని ఆయన తెలిపారు.జోగి రమేష్ రాజకీయ లబ్దికోసం రోడ్డును బూసిగా చూపిస్తూ... నీతి మాలిన రాజకీయాలు చేయడం తగదన్నారు. ఈ సందర్భంగానే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు మాట్లాడుతూ... ఓ జోగి రమేష్... నీతి మాలిన రాజకీయాలు మానుకోవాలని సూచించారు. నువ్వు మైలవరంలో పోటీ చేసి ఓడిపోయావు. రెండోసారి పెడనలో పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యావు... ఆనాడు మైలవరం నియోజకవర్గం గురించి ఎందుకు పట్టించుకోలేదు.ఇక్కడ ప్రజలు తరిమివేస్తే....మరొక చోటకి బదిలీ అయ్యావు. నేడు నువ్వు నేనున్నానని గుర్తింపు కోసం పాకులాడుతున్నావు. ఏదైనా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడన్నారు.ఈ సందర్భంగానే తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ మాట్లాడుతూ.... ఈ రోజు జోగి రమేష్ గోతులు పడ్డాయని పాదయాత్రలు చేయడం హేయమైన చర్య అన్నారు.రెండున్నర సంవత్సరాలు మంత్రిగా





పనిచేసిన జోగి రమేష్ ఇటు మైలవరం నియోజకవర్గం అభివృద్ధి గురించి కానీ... అటు పెడన నియోజవర్గం అభివృద్ధి గురించి కానీ పట్టించుకున్న దాఖలు లేవు. పీకల్లోతు అవినీతిలో ఇరుక్కుపోయి కల్తీ రాజకీయాలు చేయడం సబబు కాదన్నారు. ఈ సందర్భంగానే లంక రామకృష్ణ,ఎంపీటీసీ రమాదేవి, సహకార పరపతి సంఘం చైర్మన్ మంచినేని రాజశేఖర్,టిడిపి మండల పార్టీ పజ్జురు (రవి )వెంకయ్య,తదితరులు జోగి రమేష్ పై దుమ్మెత్తి పోశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్,కవులూరు గ్రామ పార్టీ బొర్రా అశోక్, నూతక్కి రాజా,కందుల విశ్వ కుమార్, మండాది కోటేశ్వరరావు, పజ్జురు రాము,బెజవాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామంలో ప్రాణహాని ఉంది మమ్ములను రక్షించాలంటూ ప్రభుత్వానికి వేడుకోలు

**ఎమ్మిగనూరు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం పెదకడబూరు మండలం హనుమపురం గ్రామానికి చెందిన బోయ రాఘవేంద్ర మరియు బోయ ఉష అను దంపతులపై దాడి జరిగిందని దీంతో స్థానికుల సహాయంతో ఎమ్మిగనూరు ప్రభుత్వంలో చికిత్స పొందుతూ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తమ గ్రామానికి చెందిన అదే వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు తమ దాడి చేసి తీవ్ర గాయాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ గతంలో రాఘవేంద్ర కు తమ్ముడు ఆంజనేయ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం జరిగిందని దీంతో అమ్మాయి బంధువులు పెద్దల సమస్యలు పంచాయతీ నిర్వహించి ప్రేమికుల పెళ్లికి సమతం తెలియజేసి అమ్మాయి భవిష్యత్తు కోసం రాఘవేంద్రకు వచ్చే ఆస్తిలో ఇరువురు పైన రిజిస్ట్రేషన్ చేయించాలని అలాగే ఐదు లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని తీర్మానం చేసుకుని అగ్రిమెంట్ కూడా పెద్దల సంవత్సరం రాసుకున్నామని ఏమైందో ఏమో తెలియదు గానీ ఇప్పటికే పలుమార్లు తమపై చెప్పులేని



విధంగా దూషిస్తూ నిన్న మా తమ్ముడు ఊర్లో లేనప్పుడు , నేను పొలం పనుల మీద వెళ్ళగా, నా భార్య బోయ ఉషపై కొంతమంది వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి గాయపరిచారని ఇదే విషయంపై గతంలో కూడా పెద్దకడబూరు పోలీస్ స్టేషన్లో కేసులు కూడా నమోదు చేసినట్లు ఆయన కూడా మా మీద కేసులు పెడతారా మీ అంతు చూస్తామని మా ఇంటి మీద దాడి చేయడం ఎంతవరకు న్యాయం అని బాధితులు వాపోయారు తమకు తమ గ్రామంలో యువతి బంధువులు నుంచి ప్రాణహాని ఉందని తమను కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

# మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేపట్టిన ఎమ్మెల్యే సత్యప్రభ






**కాకినాడ జిల్లా అక్టోబర్ 31(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్ర రావు,రెవెన్యూ,పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత్స్యకారుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొంథా వేటకు అంతరాయం ఏర్పడ్డ నేపద్యంలో కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలిచింది.ఏలేశ్వరం మండల పరిధిలో సుమారు 410 మంది మత్స్యకారులకు ఒకొక్కరికి 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందజేశారు. వేటకు వెళ్లి ప్రాణాల కోల్పోయిన కుటుంబాలకు చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో పలు కుటుంబాలకు నష్టం వాటిల్లిందని అన్నారు.ముఖ్యంగా మత్స్యకారులు వారం రోజులపాటు ఉపాధి లేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.వారి కష్టాలను గుర్తించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహాసిల్దార్ కుసరాజు ,యంయస్ఓ కె రవి,మండల టిడిపి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి ,ఎండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ, రాయుడు ,వైబోగుల సుబ్బారావు,నాయకులు బుగత శీను ,కర్రోతు గాంధీ, నూకతాటి ఈశ్వరుడు,పలివెల శ్రీనివాస్, జిగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,తదితర కూటమి నాయకులు, అధికారులు,మత్స్యకార కుటుంబాలు పాల్గొన్నారు.

## దేశ భద్రత, సమాజ రక్షణ కోసం అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

– జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అక్టోబరు 21 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా క్యాండిల్ ర్యాలీ ని ప్రారంభించిన జిల్లా ఎస్.పి. దేశ భద్రత, సమాజ రక్షణ కోసం అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కొనియాడారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్.పి నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద క్యాండిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ గత పది రోజులుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా ఓపెన్ హౌస్, బ్లడ్ డొనేషన్ క్యాంపు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రోజు క్యాండిల్ ర్యాలీ లో అమరవీరులకు నివాళి అర్పించడంతో వారోత్సవాలు ముగుస్తాయన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా



చేసుకుని వారి ఆశయాలను నెరవేర్చేలా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద ప్రారంభమై క్యాండిల్ ర్యాలీ ఎన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంది. ఈ క్యాండిల్ ర్యాలీ లో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు పోరాడి అమరులైన పోలీసుల త్యాగ నిరతికి ఇవే మా జోహార్లు అంటూ ప్రజలు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు , అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి పి.నాగేశ్వర రావు, కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావం పై కోస్తా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స




**బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తుఫాను ప్రభావంతో పొంగిపొర్లుతున్న వాగులు, కాలువల మరమ్మత్తులు, నీటి మళ్లింపుపై కలెక్టర్లతో రాష్ట్ర ఆర్.టి.జి.ఎస్ మరియు ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డ్రోన్ల ద్వారా కాలువల పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, వాగులు, కాలువల ప్రవాహం 48 గంటల్లో సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు. తుఫాను ప్రభావితులకు పరిహారం అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, వ్యవసాయశాఖ ఏ.డి. అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం ఇద్దరు వ్యక్తులను రిమాండ్ తరలింపు



**నందవరం అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సీ తిమ్మారెడ్డి అన్నారు. ఈ రోజు కనకవీడు గ్రామములో ఆటో స్టాండ్ వద్ద బోయ పరమేష్,(37) ఈడిగ మునేప్ప (55) గ్రామము వీరు ఎలాంటి లైసెన్స్ లేకుండా మద్యం బాటిల్లు అమ్ముతుండగా వారిద్దరిని అరెస్టు చేసి, వారిద్దరి వద్ద వున్న 30– క్వార్టర్ బాటిళ్లను మరియు 30 ఆఫీసర్స్ ఛాయస్ క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించారని తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూఎస్సై

శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనంతగిరిలో పోలీస్ సిబ్బంది పరుగుల కార్యక్రమ నిర్వహణ.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 31. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వారి త్యాగాలను స్మరిస్తూ మండల కేంద్రమైన అనంతగిరిలో ఎస్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 6.గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మొదలుకొని కొత్తవలస గ్రామం వరకు స్థానిక పోలీసులు. ఏపీఎస్పీ పోలీసులుకలిసి పరుగుల కార్యక్రమం నిర్వహించి పాల్గొనగా స్థానిక విద్యార్థులు.నాయకులు. ప్రజలు. జూనియర్ కళాశాల అధ్యాపకులు నాయుడు కార్యక్రమానికి హాజరై భాగ్య స్వాములు అయ్యారు అదేవిధంగా అనంతగిరి పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ రాజం నాయుడు. గిరి.రాజేంద్ర. కృష్ణమూర్తి. డంబు. స్పెషల్ పార్టీ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార రంగం బలోపేతమే లక్ష్యం






**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 31** కర్నూలు అంతర్జాతీయ సహకార సంవత్సరం2025లో భాగంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ వై.నాగేశ్వర యాదవ్ అధ్యక్షత వహించారు.సహకార సంస్థల బలోపేతం,రైతుల సంక్షేమం గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై వర్క్‌షాప్‌లో చర్చ జరిగింది.సహకార సంస్థలు అందరికి మెరుగైన భవిష్యత్తును నిర్మిస్తాయి’ అనే ఐక్యరాజ్యసమితి ఇచ్చిన ఇతివృత్తానికి అనుగుణంగా, సహకార రంగం సమగ్ర అభివృద్ధికి పోషిస్తున్న పాత్రను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వై.నాగేశ్వర యాదవ్ మాట్లాడుతూ సహకార సంస్థలను మరింత బలోపేతం చేసి,రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా కృషి చేస్తామన్నారు. వ్యవసాయ మార్కెటింగ్, విలువ జోడింపు, ప్రాథమిక సహకార సంఘాల తో సమన్వయం, రైతులకు ఆర్థిక అవకాశాల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.సహకార సంస్థలలో పారదర్శకత, సామర్థ్యం, లాభదాయకత పెంపొందించేందుకు వ్యూహాత్మక కార్యాచరణలు రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రతినిధులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

# కసాపురం ఆలయ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోయింది

:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామం నందు ప్రసిద్ధిగాంచిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి మహా కలశ ప్రతిష్ట సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి కుటుంబ సభ్యులు మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మరియు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ శాసనసభ్యులు పల్లె రఘునాథ్ రెడ్డి ,సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మరియు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,మరియు ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరవ్వడం జరిగింది..ఈ సందర్భంగా పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం ఎంతో శోభాయ మానంగా తీర్చిదిద్దడం ఆయనకు ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేరు చరిత్ర పుటల్లో నిలిచి పోయిందని ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కసాపురం గ్రామ ప్రజలు మరియు దాతలు సహకారం తో కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో అభివృద్ధి పథంలో నడిపినందుకు ఆ కార్యక్రమంలో నేను భాగమై నందుకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది భక్తాలు నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించు కోవడానికి వేల సంఖ్యలో వస్తుంటారని ఈ సందర్భంగా వచ్చిన వారంతా ఇదివరకు ఎంతోమంది శాసనసభ్యులను చూసాం కానీ ఇప్పుడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం ని ఎంతో అభివృ ద్ధి పథంలో నడిపించారని పలువురు కొనియాడడం తనకు ఎంతో గర్వ కారణంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం భక్తాదులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం

24 ఎస్సీ,ఎస్టీ ట్రాన్స్పోర్ట్ వాహనాలకు రూ. 2.75 కోట్ల మేర రాయితీలు మంజూరు.

పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ 67.62 లక్షల మేర రాయితీలు మంజూరు

ఉద్యం రిజిస్ట్రేషన్ లపై అవగాహన వర్క్ షాప్ లు

పెండింగ్ అప్లికేషన్లను త్వరతిగతిన పూర్తిచేయండి



**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-272024- 29 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరికి సంబంధించి 24 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 2.75 కోట్లు రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.67.62 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు. ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 అవగాహన వర్క్ షాపులు ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన నిమిత్తం ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి,లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ వీడి రాజ్యలక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హోటల్, బేకరీ, వంట, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 31 కర్నూలు** ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగర హోటల్ బేకరీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 8 గంటలకు స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హోటల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జి పురుషోత్తం అధ్యక్షతన వహించగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఏఐటిఈసి 105 వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా 50 మంది హోటల్ కార్మికులు రక్తదానం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని రక్తం ఇచ్చి ప్రాణదాతలుగా మారిన హోటల్ కార్మికులందరికీ ఏఐటియుసి జిల్లా సమితి పక్షాన ధన్యవాదాలు తెలిపారు.రక్తం తీసుకుంటున్న నువ్వు లైఫ్ లైన్ యజమాన్యం ఈ రక్తాన్ని పేద రోగుల ప్రాణం పోసేందుకు ఉపయోగించాలని కోరారు.అలాగే హోటల్,బేకరీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి టి. రామాంజనేయులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఉన్న హోటల్స్ మరియు బేకరీ కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని కార్మికులకు జ్వరం వచ్చిన,జబ్బు వచ్చినా కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఉందని,హోటల్ కార్మికులకు 8 గంటలకు పని విధానం అమలు చేసి,కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని, వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని ఈ సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కె రామకృష్ణారెడ్డి ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్,బి వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి,హోటల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు నాగేంద్ర,ట్రెజరర్ రంగనాయకులు, అయ్యన్న ,శ్రీకాంత్, గంగావతి మృతుజావలి,పాండు,రాము,బి సురేష్ ,బి వంశీ తదితరులు పాల్గొన్నార

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ మధుసూదన రావు మాట్లాడుతూ ఈ దినోత్సవం దేశ సార్వభౌమాదికారం , శాంతి , సమగ్రతను కాపాడుకోవడం వంటి ప్రాముఖ్యతను కలిగి ఉండాలని తెలిపారు. 2013 అక్టోబర్ 31 న నరేంద్ర మోడీ ప్రకటించిన భాషా , సాంస్కృతిక ,విద్యా మార్పిడి ద్వారా భావోద్వేగ బంధాలను బలోపేతం చేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్త దామోదర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవన విధానం , 560 పైగా సంస్థానాలను భారత యూనియన్ లో ఏకం చేసే విధానం ,భారతదేశ ప్రాదేశికతను నిర్ధారించడం లో ఆయన పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ రావు ,సూర్యారావు , శ్రీదేవి ,కళాశాల బోధన , బోధనేతర సిబ్బంది విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.




## వైద్య శాఖ ఉద్యోగి కి పులివెందుల ఎన్జీజివోస్ సభ్యత్వం



**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఎన్జీజిజి వోస్ పులివెందుల అసోసియేషన్ సభ్యుని గా పని చేయుటకు గతం లో అసోసియేషన్ నుంచి తొలగించ బడిన పులివెందుల వైద్య శాఖ ఉద్యోగి జి. నరేష్, అభ్యర్థన మేరకు కడప జిల్లా ఎన్జీజివోస్ ప్రెసిడెంట్ .శ్రీనివాసులు సభ్యత్వం కల్పించారు. నేడు కడప జిల్లా ఏపీ ఎన్ జి జి వో కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో నరేష్ మాట్లాడుతూ నేను గత 12 సంవత్సరాల నుండి వ్యక్తి గత కారణాల వల్ల సంఘానికి దూరంగా ఉన్నాను. ఎన్జీజివోస్ సంఘము లో పని చెయ్యాలి ఆసక్తితో గత నెలలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కి దరఖాస్తు పెట్టాకోవడం జరిగినది. జిల్లా అధ్యక్షులు. శ్రీనివాసులు నామీద నమ్మకంతో నాకు సభ్యత్వం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు .శ్రీనివాసులు సెక్రెటరీ నిత్యపూజయ్యకి రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ కి ప్రధాన కార్యదర్శి డి.వి. రమణకి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను అని నరేష్ అన్నారు, అలాగే తనకు ఎలాంటి భాధ్యతలు అప్పగించినా అధిష్టానం సూచనల మేరకు నా కర్తవ్యాలను త్రికరణశుద్ధి గా నిరవేరుస్తానని తెలిపారు.

## సమాచార శాఖ ప్రతిష్ఠను పెంచండి

కస్తూరి బాయ్ సూచన



**బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉద్యోగులు బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రభుత్వ విధానాలు ప్రజలకు సమర్థవంతంగా చేరతాయని జూన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు టి. కస్తూరి బాయ్ అన్నారు. శుక్రవారం ఆమె బాపట్ల జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు పట్టిక, పలు ఫైళ్లను పరిశీలించారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లడం శాఖ ప్రధాన బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. కార్యాలయ సమయపాలన, ఉత్తర ప్రత్యుత్తరాల ప్రాసెసింగ్పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార అధికారి పి. వెంకట్రామణ, పౌర సంబంధాల అధికారి టి. మోహన్ రాజు, సహాయ ఇంజనీరు షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో విద్యార్థిని విద్యార్థులను చైతన్యం చేస్తున్న వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు



**అక్టోబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మరింత బలం చేకూర్చేందుకు , ఈ రోజు ప్రొద్దుటూరు పట్టణంలోని గీతం కళాశాల ఛైర్మెన్ విశ్వనాథ్ రెడ్డి సహకారంతో కళాశాలలోని విద్యార్థినిలకు అవగాహన కల్పించి వారి నుండి సంతకాల సేకరణను చేపట్టిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అలాగే నియోజకవర్గ మహిళా కౌన్సిలర్లు, మహిళా విభాగం సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురమిత్ర సోషియల్ మీడియా యాప్ మరియు ప్రగ్ న్యా యాప్ ల పై అవగాహన



**గుత్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్ :-** గుత్తి మునిసిపాలిటీ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మేరకు మరియు గుత్తి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా గారి ఆదేశాల మేరకు గుత్తి మునిసిపాలిటీ యందు గల ఆర్.పి లు మరియు మహిళా సంఘాల ప్రతినిధులతో పురమిత్ర సోషియల్ మీడియా యాప్ మరియు ప్రగ్ న్యా యాప్ ల పై అవగాహన శిక్షణ ఇచ్చిన మెప్మా టి.యం.సి శ్రీనివాసరెడ్డి గారు, సి.ఓ లు చంద్ర శేఖర్ గారు మరియు షరీఫ్ గారు. ఈ శిక్షణలో భాగంగా కమీషనర్ బి.జబ్బార్ మియా గారి సూచనల మేరకు ఆర్.పి లు తమ పరిధిలో గల మహిళా సంఘాల సభ్యులలో స్మార్ట్ ఫోన్ ఉన్న సభ్యులకు పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేయించి అందులో గల ప్రభుత్వ సర్వీసులైన శానిటేషన్, వాటర్ సప్లై, వీధి లైట్లు, డ్రైనేజీ, మహిళా సంఘాల గ్రీవెన్సులపై గ్రీవెన్సులు పంపడం పై ప్రత్యేక ప్రోగ్రెస్ గా పరిగణించి మునిసిపల్ పరిధిలో పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు తమ ఇంటి పన్ను, వాటర్ ట్యాక్స్, ఎంక్రోచ్మెంట్స్ ఫీజు మరియు యాప్ యందు గల ప్రభుత్వ సేవల ను సద్వినియోగం చేసుకుని పన్ను చెల్లింపులో మునిసిపాలిటీ అభివృద్ధి కి తోడ్పడేలా ఆర్.పి లు పురమిత్ర య

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com